Published from Eluru

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు 12 మంది ఎంపిక

లోపలి పేజీలో

ఏలూరు ELURU | సంపుటి:01 Vol.No.01 | సంచిక:145 Issue No.145 | శుక్రవారం Friday | మే 30, 2025 30 May 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు


### - కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఆమోదం



న్యూఢిల్లీ:సుప్రీంకోర్టులో ముగ్గురు కొత్త న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘావల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ అంజారియా, గుహావటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ బిష్ణోయ్, ముంబై హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌ను కొలీజియం సిఫార్స్ చేసింది. వీటిని సీజేఐతో చర్చించిన అనంతరం రాష్ట్రపతి ఆమోదించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

జస్టిస్ ఎన్వీ అంజారియా : గుజరాత్ హైకోర్టులో 1988లో తన కెరీర్ ప్రారంభించారు జస్టిస్ ఎన్వీ అంజారియా.

మిగతా 2లో



# నా కష్టం నాకోసం కాదు నన్ను నమ్మిన జనం కోసం: చంద్రబాబు

**-అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు**
**- టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదన్న చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,కడప

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే తెలుగు దేశం పార్టీ పుట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. రాయలసీమ గర్జన రాష్ట్రమంతా మార్మోగాలని కడపలో జరుగు తున్న మహానాడు బహిరంగ సభలో సీఎం స్పష్టం చేశారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, రాష్ట్రంలో అన్ని దారులూ కడప వైపే దారి తీయటంతో నగరం దిగ్బంధమైందని చెప్పారు. దేవుని గడపలో జరిగిన తొలి మహానాడు రెస్పాన్స్ అదిరి సూపర్ హిట్ అయిందని తెలిపారు. మంచి చేస్తే శాశ్వతంగా అండగా ఉంటామని కడప ప్రజలు చాటారన్నారు. ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాల్లో 7 గెలిచి సత్తా చాటిన మనం 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఇక వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతే: పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైనాట్‌లు, గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేయటమే మన విధానమన్నారు. క్లైమోర్‌మైన్స్‌కే భయపడని నేను, సమస్యలకు భయపడతానా అని తెలిపారు. నా కష్టం నా కోసం కాదని, నన్ను నమ్ముకున్న జనం కోసమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## గద్దర్ అవార్డుల ప్రకటన

### ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

### - బెస్ట్ ఫిల్మ్‌గా 'కల్కి 2898 ఏడీ'



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. రెండో, మూడో ఉత్తమ చిత్రాలుగా 'పొట్టేలు', 'లక్కీ భాస్కర్' ఎంపికయ్యాయి.

మిగతా 2లో

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి



**- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణీ చేయండి**
**- పండగ వాతావరణంలో జూన్ 1న రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ ప్రారంభం**
**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్**

ప్రజాభూమిప్రతినిది,విజయవాడ:

రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు.జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ జరగనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సన్నద్ధతను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ దుకాణం పరిధిలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను పరిశీలించారు.

అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ ఏర్పాటుచేసిన చౌక ధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ సేవా శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణల ద్వారా సరుకుల పంపిణీ చేపట్టనుందని, దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదేవిధంగా ఇప్పుడు కూడా మనసు పెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు.

మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు.. పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం: ప్రధాని

న్యూఢిల్లీ:'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్‌లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు.

మిగతా 2లో



తన తాతగారైన వైఎస్ రాజారెడ్డి 100వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘనంగా నివాళులర్పించారు. తమ కుటుంబంలో ఆయనొక మహోన్నత వ్యక్తి అని, ఎడుగూరి సందింటి వంశానికి శక్తి మరియు మూలస్తంభం వంటివారని ఆమె కొనియాడారు. తన తండ్రి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిని గొప్ప ప్రజా నాయకుడిగా, రాజకీయాల్లో ఓ దిగ్గజంగా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ రాజారెడ్డి గారిదేనని షర్మిల గుర్తుచేసుకున్నారు."మా అబ్బ వైఎస్ రాజారెడ్డి గారి 100వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను అని అన్నారు.

## మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు

### విషమద్యంతో 30వేలమంది అమాయకులను బలిగొన్నారు!

విధ్వంస పాలనతో అన్నపూర్ణను అప్పులప్రదేశ్ గా మార్చేశారు!
ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే పసుపుసైన్యమే మనబలం
తెలుగుజాతిని ప్రపంచపటంలో నిలిపిన సిబిఎన్ బ్రాండ్
తెలుగుప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్న ఎన్టీఆర్
ఏడాదిలోనే రూ.8.5లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
ప్రభుత్వ కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
రెడ్ బుక్ కాదు, రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదు
కడప మహానాడు వేదికపై యువనేత నారా లోకేష్ సింహగర్జన



ప్రజాభూమిప్రతినిది,కడప:

వైసిపి విధ్వంస పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, దేశానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను అప్పులప్రదేశ్ గా మార్చేశారు, ఒక్క కొత్త కంపెనీ రాకపోగా ఉన్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు పారిపోయాయి, అంతులేని ధనదాహంతో విషం కంటే ప్రమాదకరమైన మద్యాన్ని ఏరులై పారించి 30వేలమంది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారు, వేలకోట్లు దోచుకొని రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళ్లిపోయారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప మహానాడు వేదికపైనుంచి లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలనుద్దేశించి యువనేత లోకేష్ మాట్లాడుతూ... మనకి అధికారం కొత్త కాదు , ప్రతిపక్షం కొత్త కాదు. కానీ 2019 నుండి 2024 వరకూ విధ్వంస పాలన ఎదుర్కొన్నాం. ప్రశ్నిస్తే కేసులు, పోరాడితే అరెస్ట్. మన అధినేతను అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారు. నాయకులు, కార్యకర్తల పై వేల కేసులు, అరెస్టులు జరిగాయి. నాయకులు, కార్యకర్తల పై దాడు లు చేసారు, హత్యలు చేసారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ప్రత్య ర్థులు దాడి చేస్తున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత మన దమ్ము. గొడ్డలి తో దాడి చేసినా, కత్తులదాడిచేసి తల నుండి రక్తం కారుతున్నా ఈవిఎం మెషిన్కు సీల్ వేసే వరకూ పోలింగ్ బూత్ లో కూర్చున్న మంజులా రెడ్డి మన ధైర్యం. కత్తి మెడ పై పెట్టి వాళ్ళ నాయకుడి కి జై కొట్టమంటే జై చంద్రబాబు జై టిడిపి అన్న చంద్రయ్య మన స్ఫూర్తి. అరాచకులపై పోరాడి కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీనే మనకు ప్రేరణ. ప్రాణాలను ఫణంగా పోరాడే పసుపు సైన్యమే మనబలం. కడప మాస్ జాతర అదిరిపోయింది!తిరుమల తొలిగడప దేవుని కడప... ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, అమీన్ పీర్ దర్గా, మరియాపురం చర్చి నెలకొన్న పుణ్యభూమి కడప. పౌరుషం, ఆత్మీయతలను కలగలిపి మహిళలను గౌరవించి గొప్పనేల కడప.

మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

మొదటిపేజీ తరువాయి
తృణమూల్ కాంగ్రెస్ ప్రభు త్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు. బంగాల్‌లో నిర్మమత (దయలేని) ప్రభు త్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. "ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు.

# సంపాదకీయం

## చంద్రబాబు వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి దోహదపడతాయా?



తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఉమ్మడి అంశాలు తరచుగా చర్చకు వస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు 2025 సభలో మాట్లాడారు. ఇక్కడ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి పునరుద్ఘాటించారు. తన 47 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజలు అందించిన ఆదరణకు, ముఖ్యంగా తెలంగాణ ప్రజల రుణాన్ని తీర్చుకోవడమే తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని, విద్యుత్ రంగంలో తన కృషిని ప్రస్తావిస్తూనే, గోదావరి జలాల వినియోగంపై వస్తున్న అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది నేనే అని గంటాపథంగా చెప్పగలనన్నారు. విభజన జరిగిన తర్వాత హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి చెందడం పట్ల తాను గర్వపడ్డానని తెలిపారు. ఈరోజు దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందంటే.. దానికి నాంది పలికింది తాను, తెలుగుదేశం పార్టీ అని ఆయన చెప్పుకొచ్చారు. 1995లో ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఐటీ రంగానికి పునాదులు వేశానని.. అనేక అంతర్జాతీయ సంస్థలను నగరానికి తీసుకువచ్చానని ఆయన గుర్తు చేసుకున్నారు. <

ఈ సుదీర్ఘకాలంలో తెలంగాణ ప్రజలు తనను ఆదరించారని.. వారి రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. "ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ చివరి రాష్ట్రం కాబట్టి ఎక్కడ నీళ్లు వచ్చినా, మన తర్వాత సముద్రంలోకి వెళ్తాయి. పోలవరం తర్వాత రాజమండ్రి, రాజమండ్రి తర్వాత సముద్రం తప్ప వేరే మార్గం లేదు" అని ఆయన అన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకుంటే తెలంగాణకు కూడా లాభం ఉంటుందని, ఎవరికీ నష్టం లేదని ఆయన వివరించారు. గోదావరి జలాలను తెలంగాణ ఉపయోగించుకోవడం వల్ల అక్కడి ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని, అదే విధంగా మిగిలిన నీటిని కరువు ప్రాంతాలైన రాయలసీమ వంటి ప్రాంతాలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనేదే తన జీవితాశయమని, ఆంధ్రప్రదేశ్ రైతాంగం రుణం తీర్చుకోవాలనే ఏకైక కోరిక తప్ప వేరే ఆలోచన లేదని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏదో నష్టం జరుగుతున్నట్లు ప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యుత్ రంగంలో తాను చేసిన కృషిని కూడా చంద్రబాబు నాయుడు ప్రస్తావించారు. "ఒకప్పుడు కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి" ఉండేదని ఆయన గుర్తు చేసుకున్నారు. 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు అసెంబ్లీలో ప్రతిరోజూ విద్యుత్ గురించి గొడవలు ఉండేవని, ఒకసారి తాను స్వయంగా అసెంబ్లీని వాయిదా వేసి.. ఎండిపోతున్న పొలాలను చూసేందుకు వెళ్ళానని చెప్పారు. అప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని నిర్ణయించుకున్నానని, దేశంలోనే మొట్టమొదటిసారిగా పవర్ సెక్టార్ రీఫార్మ్స్ (విద్యుత్ రంగ సంస్కరణలు) 1998లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని తెలిపారు. దీని ఫలితంగా 2004 నాటికి రాష్ట్రం విద్యుత్ మిగులు స్థాయికి వచ్చిందని అన్నారు.

ఆ రోజుల్లో కొందరు తనను అర్థం చేసుకోకపోయినా, ఆరోపణలు చేసినా.. 2004లో అధికారం కోల్పోయినా, ఈ రాష్ట్రానికి శాశ్వతంగా విద్యుత్ సమస్యను పరిష్కరించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తనకు రెండు కళ్ళలాంటివని చంద్రబాబు నాయుడు పేర్కొనడం, రెండు రాష్ట్రాల ప్రజల మధ్య సత్సంబంధాలను కోరుకుంటున్నారనే సంకేతాన్ని ఇస్తుంది. విభజన అనంతరం ఏర్పడిన రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, అభివృద్ధి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి దోహదపడతాయా? లేదా రాజకీయ విమర్శలకు దారి తీస్తాయా? అనేది వేచి చూడాలి.

## సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు

మొదటిపేజీ తరువాయి
ఆ తర్వాత 2011 నవంబర్ 21న అడిషనల్ జడ్జీగా, 2013 సెప్టెంబర్ 6న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. అనంతరం 2024 ఫిబ్రవరి 25న కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేశారు.
జస్టిస్ విజయ్ బిష్ణోయ్ : రాజస్థాన్ హైకోర్టులో 1989 జూలై 8న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు జస్టిస్ విజయ్ బిష్ణోయ్. అనంతరం 2013 జనవరి 8న రాజస్థాన్ హైకోర్టు అడిషినల్ జడ్జీగా, 2015 జనవరి 7న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 5న గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు.
జస్టిస్ ఏఎస్ చందూర్కర్ : ముంబయిలో 1988 జూలైలో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు జస్టిస్ ఏఎస్ చందూర్కర్. ఆ తర్వాత 1992లో నాగ్‌పూర్‌లో ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2013 జూన్ 21న బొంబాయి హైకోర్టులో అడిషనల్ జడ్జీగా నియమితులయ్యారు.
సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం తొలిసారి మే 26న సమావేశమైంది. ఆయనతో పాటు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ బి.వి నాగరత్న ఇందులో సభ్యులుగా ఉన్నారు. వీరు సర్వోన్నత న్యాయస్థానంతో పాటు 10 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తులను 11 రాష్ట్రాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్ పదవీ విరమణతో సుప్రీంకోర్టులో ఖాళీ అయిన జడ్జి పోస్టుల సంఖ్య 3కి పెరిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా కొత్త న్యాయమూర్తులను సిఫార్స్ చేశారు.

## గద్దర్ అవార్డుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి
2024 బెస్ట్ సినిమాలు ఇవే
మొదటి ఉత్తమ ఫీచర్ చిత్రం: కల్కి 2898ఏడీ
రెండో ఉత్తమ ఫీచర్ చిత్రం: పొట్టేల్
మూడో ఉత్తమ ఫీచర్ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ బాలల చిత్రం: 35 ఇది చిన్న కథ కాదు
హిస్టరీ విభాగంలో ఫీచర్ హెరిటేజ్ చిత్రం: రజాకార్
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: ఆయ్
ఉత్తమ పరిచయ దర్శకుడు: యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)
వ్యక్తిగత విభాగాల్లో!
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ గేయ రచయిత: చంద్రబోస్ (రాజు యాదవ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: బీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్ (పుష్ప 2-సూసేకి అగ్గిరవ్వ)
ఉత్తమ హాస్యనటుడు: సత్య, వెన్నెల కిశోర్ (మత్తువదలరా 2)
ఉత్తమ బాలనటుడు: మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక (మెర్సీ కిల్లింగ్)
ఉత్తమ కథా రచయిత: శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత: వెంకి అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ సినిమాటోగ్రఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి)
ఉత్తమ ఎడిటర్: నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
ఉత్తమ ఆడియోగ్రాఫర్: అరవింద్ మేనన్ (గామి)
ఉత్తమ కొరియోగ్రాఫర్: గణేశ్ ఆచార్య (దేవర)
ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్: నితిన్ జిహానీ చౌదరీ (కల్కి)
ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్: కె. చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్‌స్టర్)
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్: నల్ల శ్రీను (రజాకార్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: అర్చనా రావు, అజయ్ కుమార్ (కల్కి)

## నా కష్టం నాకోసం కాదు : చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
పేద ప్రజల జీవన ప్రమాణాలు మార్చేందుకు ఇటుక ఇటుక పేర్చుతూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కలసి కట్టుగా ఉంటే వైఎస్సార్సీపీకి ఇక అడ్రెస్ ఉండదని వ్యాఖ్యానించారు.
పేదల కొట్టేవాడు అవసరమా?: వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సోషల్ రీ ఇంజినీరింగ్ చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేసిన జగన్ మానవత్వం అంతా అర్థం చేసుకోవాలన్నారు. పేదల పొట్టకొట్టేవాడు రాష్ట్రానికి అవసరమా అని గుర్తించాలని సూచించారు. అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే అని వెల్లడించారు. సంపద సృష్టించటం తెలిసిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సూర్యఘర్ రాయితీని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములన్నీ కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకపై రెట్టించిన ఉత్సాహం: రాష్ట్రాన్ని వైకుంఠ పాళీ చేయొద్దని ప్రజలకు ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. వైకుంఠ పాళీ ఆటలా రాష్ట్రం కాకూడదంటే కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలన్నారు.కడప జనంతో నిండడంతో ధైర్యం వచ్చిందని, ఇక నుంచి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. శభాష్ కడప, శభాష్ దేవుని గడప అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా ప్రపంచ రికార్డ్ సృష్టించనున్నట్లు తెలిపారు. దాదాపు 2 కోట్ల మంది ఆ రోజు రాష్ట్రంలో యోగా చేయనున్నారన్నారు.
జూన్ 12లోగా కడప స్టీల్‌ప్లాంట్ పనులు: రాయలసీమను రాష్ట్రానికే మణిహారంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ ప్రకటించారు. 6నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తామన్నారు. అన్నమయ్య డ్యాం మళ్లీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. పోలవరం - బనకచర్ల అనుసంధానంతో రాయలసీమకు మేలు చేస్తామని అన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గండికోటలో 100 అడుగుల కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. అన్ని ప్రముఖ ఆలయాలను అనుసంధానం చేసి టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాజకీయం కోసం రాయలసీమను గత పాలకులు పట్టించుకోలేదని, అభివృద్ధితో తాము సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.
ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతాం: దేశానికి టెర్రరిస్టులు వల్ల ఎంత ప్రమాదమో, రాష్ట్రానికి ఆర్థిక ఉగ్రవాదుల వల్ల అంతే ప్రమాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌తో ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో నిద్రపోతానని హెచ్చరించారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతామని స్పష్టం చేశారు. తాను పడుతున్న కష్టం తనను నమ్మిన ప్రజల కోసమే అని వెల్లడించారు. ఢిల్లీలో మన పరపతి పెరిగిందన్న సీఎం, కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు.
వారికి అదే చివరి రోజు: యువత భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యువతే తన బలం, యువత మీదే తన ఆశలు అని తెలిపారు. I am with youth అంటూ చంద్రబాబు నినదించారు. గత పరిపాలనా భూతానికి పారిశ్రామికవేత్తలు వేనకడుగు వేశారన్నారు. విధ్వంస భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామన్న హామీతో పరిశ్రమలు మళ్లీ రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరు డ్రగ్స్, గంజాయి అమ్మినా, ఆడబిడ్డల్ని వేధించినా అదే వారికి చివరి రోజని హెచ్చరించారు.
చంద్రబాబు అభినందనలు: మహానాడు వేదికపై ఎన్టీరామారావు విగ్రహానికి అధినేత చంద్రబాబు, పార్టీ నేతలు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి దంపతులను అభినందించారు. సీఎం అభినందనతో ఆర్ శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న శ్రీనివాస్ రెడ్డిని చంద్రబాబు ఓదార్చారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

మొదటిపేజీ తరువాయి
ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరుకులు పంపిణీ చేయాలని, అయిదో తేదీలోపే దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవచూపాలన్నారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, ఉపముఖ్యమంత్రివర్యుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలన్నారు.

రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రివర్యులు సూచించారు.సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌర సరఫరాల డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు

మొదటిపేజీ తరువాయి..కడప మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు సైన్యం గర్జించింది, దేవుని గడప కడపలో పసుపు పండగ జరుపుకోవడం మన అదృష్టం. 2024లో మాస్ విక్టరీ సాధించాం, రికార్డులు బద్దలు కొట్టాం... చరిత్రను తిరగరాసాం. 94 పర్సెంట్ స్ట్రైక్ రేట్...164 అవుటాఫ్ 175. ఇది కేవలం రికార్డ్ కాదు ఆల్ టైం రికార్డ్. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటుదెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు ... పార్టీ కార్యాలయానికి టు లెట్ బోర్డు పెట్టుకున్నారు. పార్టీ లేకుండా చేస్తామన్నోళ్లు అడ్రెస్స్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు ... ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేసారు... ఎన్నికల్లో ప్రజలు ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏ తప్పు చేయని మన అధినేతను అరెస్ట్ చేసారు... ప్రజలు వాళ్ళ నాయకుడిని ప్యాలస్ లో పెట్టి తాళం వేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, గౌరవ మంత్రులు, గౌరవ ఎమ్మెల్యేలు, 82 బ్యాచ్ సీనియర్ నాయకుల దగ్గర నుండి 2025 బ్యాచ్ జూనియర్లకు, ప్రజలకు, అందరి కంటే ముఖ్యం, ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్నప్రాణసమానమైన కార్యకర్తలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. దేవుని గడప సాక్షిగా ప్రజలకు 4ప్రశ్నలుదేవునికడప సాక్షిగా ఇక్కడి ప్రజలను నాలుగు ప్రశ్నలను అడగాలనుకుంటున్నా. 1). తల్లిని చెల్లిన మెడబట్టి బయటకు గెంటిదెవరు? 2). సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? 3). జె-బ్రాండ్స్ తో పేదల రక్తం తాగిందెవరు? 4). బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు? ఆరుశాసనాలే మన శ్వాస!సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నా రు అన్న ఎన్టీఆర్. అందుకే మనం ఆరుశాసనాలు తీసుకున్నాం. కడప మహానాడులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఆరుశాసనాలను పొలిట్ బ్యూరో సభ్యుడి నుంచి సామాన్య కార్యకర్త వరకు శ్వాసగా భావించి చిత్తశుద్ధితో అమలుకు కృషిచేయాలి. 1). తెలుగుజాతి - విశ్వఖ్యాతి, పేదల సేవలో – రీఇంజనీరింగ్, స్త్రీశక్తి,, యువగళం, అన్నదాతకు అండగ, కార్యకర్తే అధినేత. మనకు రాష్ట్రప్రజలు, ప్రజల ముఖాల్లో చిరునవ్వు, వారి సంతోషమే ముఖ్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడి ప్రజల మనసు గెలుద్దాం. సమస్యలుంటే ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించుకోవాలి. స్థానికంగా సాధ్యం కాకపోతే మా దృష్టికి తీసుకువస్తే మేమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. రాజమండ్రి జైలులో చంద్రబాబును చూసినపుడు చాలా బాధేసింది. అలిపిరిలో ఆయనను చంపేందుకు బాబు పేల్చారు. ప్రజలకు అండగా నిలచేందుకు భగవంతుడు ఆయనను ఈనాడు మన ముందుంచారు. సిబిఎన్ అంటే ఒక బ్రాండ్తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది మన బ్రాండ్ సిబిఎన్. అప్పుడు ఐటీ ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్ ఇప్పుడు అమరావతి. అప్పుడు రూ.200 పెన్షన్ ను రూ. రెండు వేలు చేసింది మన సిబిఎన్...ఇప్పుడు పెన్షన్ ను రూ.నాలుగు వేలు చేసింది మన సిబిఎన్. అన్న క్యాంటిన్లు, డ్వాక్రా, దీపం, పేదల చిరునవ్వు మన సిబిఎన్. సిబిఎన్ అంటే డెవెలప్మెంట్, సిబిఎన్ అంటే సంక్షేమం, సిబిఎన్ అంటే మానవత్వం. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు ట్రెండ్ సెట్ చేస్తారు. సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయనే లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, ఆయనే కృష్ణుడు, ఆయనే భీముడు, ఆయనే అర్జునుడు, ఆయనే కర్ణుడు, ఆయనే ప్రజల గుండెల్లో దేవుడు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. రూ.2 కే కిలో బియ్యం, పెన్షన్, రూ.50 కే హార్స్ పవర్ విద్యుత్, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పధకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారి విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు. అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా ఎన్టీఆర్ ఒక బ్రాండ్. తెలుగువారి ఆత్మగౌరవం విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే కూటమి ఏర్పాటురాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కూటమి ఏర్పడింది. ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోదీ గారు, జనసేన అధినేత పవనన్న, మన చంద్రన్న జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి కలిసి పనిచేసారు. ప్రజలు కూటమిని ఆశీర్వదించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నాం. పూర్తిగా బెడ్ కే పరిమితం అయిన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. నేను ఈ వేదిక మీద నుండి వైసిపి వాళ్ళను ప్రశ్నిస్తున్నా వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి మీకు ఎన్ని ఏళ్ళు పట్టింది? 5 ఏళ్ళు పట్టింది. దీపం పథకం లో 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు తెరిచాం. పేద వాళ్లు కడుపునిండా భోజనం చేయడం కూడా జగన్ మోహన్ రెడ్డి గారికి ఇష్టం ఉండదు అందుకే అప్పుడు అన్న క్యాంటిన్లు మూసేసారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవత్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తాం. ఇప్పుడు మనం అంతా డెవెల ప్మెంట్ బుక్ మీద దృష్టి పెట్టాలి. మనకి ప్రజలు ముఖ్యం , వారి సంతోషం ముఖ్యం. వాళ్ళు చేసిన తప్పులు మనం చెయ్యకూడదు. అనవసరమైన కామెంట్స్ వద్దు. వాళ్ళని ఒక్క మాట కూడా అనొద్దు. వాళ్ళకి మనకి తేడా ప్రజలు గమనించారని యువనేత నారా లోకేష్ అన్నారు.

# డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రత.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు .ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాటును పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), తరుణ్ కాకాని (బిజెపి) కె. పరమేశ్వరరావు (ఏఏపి) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సలీమ్ ఉన్నారు.

# ప్రముఖ జనసేన నేత డాక్టర్ కందుల నాగరాజు వార్డు పర్యటన - ప్రజల సమస్యలపై ప్రత్యక్ష దృష్టి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



దక్షిణ నియోజకవర్గం 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ప్రజల పట్ల అంకితభావంతో ఈరోజు వార్డు అంతటా పర్యటించారు. పాడైపోయిన రోడ్లు, ప్రమాదకరమైన గుంతలు, కాల్వల బీడితనం, ఫుట్‌పాత్‌ల లోపాలు వంటి ప్రజల నిత్యజీవితానికి ఆటంకంగా మారిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటికి తక్షణ పరిష్కారాలు తీసుకొచ్చే లక్ష్యంతో పర్యటనను విజయవంతం చేశారు.ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి బాధలను సమగ్రంగా అర్థం చేసుకుని, సమర్థవంతమైన ప్రణాళికతో వార్డ్‌లోని మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి అటు కార్యాచరణలో తక్షణంగా దిగబోతున్నారని ఆయన హామీ ఇచ్చారు.ఈ పర్యటనకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మాస్ లీడర్‌గా, ప్రజలకోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా డాక్టర్ కందుల నాగరాజు తాము ఉన్న ప్రదేశాన్ని మార్చి, అభివృద్ధి సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రజలు విశ్వసిస్తున్నారు.డాక్టర్ కందుల నాగరాజు – ప్రజల గుండెల్లో చోటు చేసుకున్న నాయకుడు, అభివృద్ధి హామీలకు నిబద్ధత చూపుతున్న నాయకుడు.

# వైయస్ జగన్ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. టిడిపిలోకి వచ్చేందుకు ఎదురుచూస్తున్న వైసిపి కార్యకర్తలు. తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



తెలుగుదేశం మహానాడు అద్భుతంగా జరుగుతుందని, అది చూసి వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ గురువారం మధ్యాహ్నం శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. మహానాడుకు అధికంగా హాజరు కావడం, బాగా జరుగుతుండటంతో జగన్ కు మతిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని, బ్లాక్మెయిల్ రాజకీయాలతో పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎవరెవరు ఎటువంటి అక్రమాలకు పాల్పడుతున్నారు వారి పని పడతామని జగన్ బెదిరిస్తున్నారు. విదేశాల్లో ఉన్నా లాక్కు వచ్చి పని పెడతామని అనడం జగన్ ఎంత భయపడుతున్నాడో అర్థమవుతుంది. జగన్ మాటలు విని కార్యకర్తలు వారి కుటుంబాన్ని నాశనం చేసుకోవద్దని, అనవసరంగా జగన్ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని జగన్ అసలు నమ్మొద్దని ఆయనది అంతా రౌడీయిజమని తెలిపారు. ప్రభుత్వం పరిపాల సరిగ్గా సాగిస్తున్నారని, రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారు. తెలుగు జాతి కోసం ఎన్టీఆర్ ఎంతో చేశారని, ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని పండుగలు జరుపుకునేందుకు జీవో విడుదల చేసిందన్నారు. తెలుగు వారంతా ప్రభుత్వం విడుదల చేసిన జీవోకు హర్షం వ్యక్తం చేస్తున్నారని బి.వి.రామ్ అన్నారు.అనంతరం ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి గుండు అప్పల సూర్యనారాయణని అరసవెల్లి, శ్రీకాకుళంలో ఆయన నివాసానికి తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ వెళ్లి పరామర్శించారు.

# విశాఖ ఆర్థోపెడిక్ సీనియర్ వైద్యుడికి అరుదైన గౌరవం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తాను సమర్పించిన 3 శాస్త్రీయ పరిశోధక కథనాలు ఈ ఏడాది సెప్టెంబర్లో స్పెయిన్ దేశం మాడ్రిడ్లో జరగనున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రామాటాలజీ ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ సమావేశాల్లో ప్రదర్శనకు ఆమోదించారని నగరంలోని అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ తెలిపారు. ఎస్ఐసిఓటి ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్లో ప్రెజెంటేషన్ కోసం వీటిని ఆమోదించడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నా నన్నారు. ఈ శాస్త్రీయ కథనాల్లో తాను మన రాష్ట్రంలోనే మొదటి సారిగా చేసిన అరుదైన, వినూత్న శస్త్రచికిత్సలు ఉన్నాయన్నారు. వాటిలో భుజం స్నాయువు చీలిక కోసం రీ జెనెటిన్ బయో ఇంప్లాంట్, మోకాలి పాక్షిక ఎసిఎల్ (యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్) చీలిక కోసం ఆర్ఎఫ్టిఎస్ (రేడియోఫ్రీక్వెన్సీ థర్మల్ ష్రింకేజ్) ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు మరియు మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కోసం బిఎంఎసి (బోన్ మ్యారో ఆస్పిరేట్ కాన్సంట్రేట్) ఇంజెక్షన్లు చేయించుకున్న రోగులు ఉన్నారని చెప్పారు. ఈ ఆధునిక చికిత్సలు చేయించుకున్న రోగులు వేగంగా, బాగా కోలుకుని అదే రోజు డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు.

# ప్రభుత్వ సాధారణ బోధన ఆసుపత్రి లో 200 మందికిపైగా వైద్యులు, నర్సులు, విద్యార్థులు సిబ్బంది తోయోగాంధ్రా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





రాజమహేంద్రవరం లోని జీ.టి.జీ.హెచ్ లో యోగాంధ్రా పేరుతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటి ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 200 మందికిపైగా వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఆరోగ్య సేతువులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని జి టి జి హెచ్ అడిషనల్ డి ఎం ఈ /సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్య ప్రభ నాయకత్వంలో నిర్వహించడం విశేషం. సర్టిఫైడ్ యోగా గురువుల కే ఎన్ వి శ్రీధర్ రెడ్డి(ఇంటర్నేషనల్ యోగాసనా గురువు, ఇంటర్నేషనల్ యోగా గోల్డ్ మేడలిస్ట్ యోగ గిన్నిస్ రికార్డు హోల్డర్) నేతృత్వంలో కర్రి కార్తీక్,రామచంద్రారెడ్డి,కర్రి హేమ నిర్మలారెడ్డి,చందిప్రియ యోగా ఆసనాలు, ప్రాణాయామం మరియు ధ్యాన విధానాలు ప్రదర్శించబడ్డాయి.సూపరింటెండెంట్ పాల్గొన్నవారిని ఉద్దేశించి మాట్లాడుతూ, "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, అది మనస్సుకు శాంతిని, ఆరోగ్యానికి బలాన్ని ఇచ్చే సాధన" అని పేర్కొన్నారు. వైద్య సేవలో ఉన్నవారికి యోగా మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బ్రహ్మ కుమారి మౌనికడాక్టర్ ఎం భారతి మైక్రోబయాలజీ , ప్రభావత కే కేదారేశ్వర రావు మేనేజర్,ఎం నాగమణి,ఎం నాగవేణి గిరిజ సత్యవతి ,వి శివ కుమార్ ఎంపీహెయో ఏ కే హరనాథ్డైటేషియన్ పాల్గొన్నారుచివరగా "యోగాను ప్రతిరోజూ జీవితంలో భాగంగా మార్చుకుందాం" యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్"అనే ప్రతిజ్ఞతో ముగిసింది.

# ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రకు యోగాంధ్ర- జూన్ 21 వరకు ఊరూవాడా పండగలా యోగా కార్యక్రమాలు

- 26 జిల్లాల్లోనూ 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా నిర్వహణ
- విజయవాడ బీఆర్‌టీఎస్ యోగాంధ్ర స్ట్రీట్‌లో విజయవంతంగా పోలీస్ యోగాంధ్ర
- ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా ముందడుగేద్దాం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:





ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగులేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు.

ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. థీమ్ యోగాంధ్రలో భాగంగా గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం విజయవంతమైందని.. ఇదే స్ఫూర్తితో యోగాంధ్ర విజయవంతానికి కృషిచేద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్రకు విశేష స్పందన: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నె తెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు.

– భూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకొని, రోజువారీ జీవితంలో యోగాతో అనుసంధానమై సుసంపన్న జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. యోగాచరణను ఏ ఒక్క రోజుకో పరిమితం చేసుకోకుండా జీవితాంతం ఓ మంచి అలవాటుగా కొనసాగించాన్నారు.– ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ యోగాసనాల కార్యక్రమాలు జరుగుతున్నాయని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోనూ థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పాత్రికేయులు, యోగా శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వాహన చోదకులు తదితరులతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో యోగాలో భాగంగా గాంధీ హిల్‌పై యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగిలిన పర్యాటక ప్రాంతాల్లోనూ నిర్వహిస్తామని.. ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.

– ఎన్‌టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పోలీసు శాఖ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో దాదాపు అయిదువేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులతో నిర్వహించిన పోలీసు యోగాంధ్ర విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

కనులవిందుగా కళాత్మక యోగా:

కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్వాసపై ఏకాగ్రత అనేది సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందంటూ యోగా, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఓం శాంతి బ్రహ్మకుమారీలు యోగా ఔత్సాహికులతో ధ్యాన సాధన చేయించారు.కార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఏపీఎస్‌పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన -రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడంపై నిరసన

ఏపీలో జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాఖలో రాష్ట్రకార్యవర్గం సమావేశం లో కీలక నిర్ణయాలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




దేశ వ్యాప్తముగా జర్నలిస్టులకు సంబంధించిన రెండు కీలక చట్టాలను కేంద్రం రద్దు చేయడం పట్ల నిరసిస్తూ జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్..వెంకటరావు ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ప్రకటించారు. .గురువారం ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ కేంద్రం తాజాగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని అందులో రెండు జర్నలిస్టులకు సంబంధించినవి ఉన్నాయన్నారు.. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955,

వేతనాల చెల్లింపులు చట్టం 1958 రద్దు చేసిన వాటిలో ఉన్నాయన్నారు.. వీటిని తక్షణమే పునరుద్ధరించాలని జూన్ 9 న నిర్వహించే జాతీయ కార్మిక సంఘాలు ఆందోళనలో జర్నలిస్టులు కూడా పాల్గొనాలని వీరు పిలుపునిచ్చారు.రాష్ట్రము లో.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన తప్పదని రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటరావు, జి. ఆంజనేయులు పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేటికి అక్రిడేషన్ లు కొత్తవి మంజూరు చేయలేదన్నారు అలాగే ప్రభుత్వాలు మారినప్పటికీ జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు సైతం నోచుకోలేదన్నారు.. 11రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ పథకం అమలు చేయాలని,మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,. ప్రమాద బీమా పునరుద్ధరించాలని ఇలా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు వీరు చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు నివేదిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడులు నిరోధానికి ప్రత్యేక చట్టం చేయాలని అలాగే జర్నలిస్టులకు పత్రిక స్వేచ్ఛ కల్పించాలని తీర్మానములు చేసారు.. ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ కు సంబంధించిన నూతన వెబ్ సైట్ ను ఆవిష్కరించారు సమావేశం లో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖ వేదికగా త్వరలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ కార్యవర్గం తమ వంతు కృషి చేస్తుందన్నారు ఈ సమావేశంలో

ఎన్ ఎ జే సెక్రటరీ జనరల్ ఎం కొండయ్య..జెండర్ ఈక్విటీ కౌన్సిల్ చైర్మన్ కే మంజరి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షులు జగన్ మోహన్, కె. శ్రీనివాస్ రావు,వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతులతో యోగాంధ్ర కార్యక్రమం- జిల్లాలో 4వ రోజు యోగాంధ్ర

శుక్రవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 5 వ రోజు యోగంధ్రా

జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్ట్స్ కళాశాల మైదానం సమీపంలో గ్రాండ్ ట్రంకు రోడ్డుపై ప్రాధాన్యత రంగం శాఖల ఆధ్వర్యంలో రైతులతో, నగర ప్రజలు, మహిళలతో యోగ సాధన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, జిల్లా నోడల్ అధికారి ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతులు" అనే ఇతివృత్తంతో కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందన్నారు . యోగా సాధన ను ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు, యోగా గురువు శివకుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. సూక్ష్మ వ్యాయామం, తాడాసనం, వృక్షాసనం, పాదహస్తాసనం, అర్థ చక్రాసనం, త్రికోణాసనం వంటి వివిధ ఆసనాలతో పాటు కపాల భాతి క్రియ, అనులోమ,విలోమ ప్రాణాయామం మొదలైన యోగ ప్రక్రియలను సాధన చేయించారు. అనంతరం బ్రహ్మకుమారి సోదరి బి.కే.శ్రావణి రాజయోగ ధ్యానాన్ని (మెడిటేషన్) చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ జి.చిన్న రాముడు మాట్లాడుతూ.. యోగా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని , వారితో పాటుగా వారి కుటుంబ సభ్యులను కూడా తీసుకు రావాలని కోరారు. యోగా ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం



నాడు రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో యోగా సాధన చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకొని, నిత్యం యోగ సాధన చేయాలని కోరారు. జూన్ 1 ఆదివారం సరస్వతి ఘాట్ వద్ద, జూన్ 7 శనివారం సత్యదేవ నర్సరీ, కడియం, కడియం మండలం, జూన్ 14 వ తేదీ శనివారం కొవ్వూరు గోష్పాద క్షేత్రం లో, జూన్ 20 శుక్రవారం నగరవనం పర్యటక ప్రదేశాల్లో యోగా అభ్యాసం సాధన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియ చేశారు. ఆయా రోజుల్లో వీటికి ప్రతి ఒక్కరూ విధిగా హాజరుకావాలని కోరారు.జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి మాట్లాడుతూ రోజుకొక శాఖ నేతృత్వంలో యోగాంధ్ర కార్యక్రమం 25 రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు మాట్లాడుతూ రాజానగరం, కడియం మొదలైన ప్రాంతాల రైతులు ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొనడం జరిగిందన్నారు. జూన్ ఏడవ తారీఖున కడియం సత్యదేవ నర్సరీ లో స్థానికులతో ప్రత్యేక యోగ సాధన కార్యక్రమం ఉంటుందని చెప్పారు.జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మే 30 వ తేదీ శుక్రవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.వై.జంక్షన్ వరకు ర్యాలీ గా వెళ్ళి అక్కడ రైతులు,అధికారులతో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మానవహారం గా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ తాతారావు, జిల్లా సూక్ష్మ సేద్యాధికారి ఏ దుర్గేష్ , జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె . రమేష్ , యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డాక్టర్ పి . కాజియా, యోగా శిక్షకులు కేవీ సుబ్రమణ్యం, పిబిఎల్ స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాఘవను పరామర్శించిన జనసేన నాయకులు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం రాచన్న గూడెంలో దేవులపల్లి రాఘవ అనే వ్యక్తికి ఇటీవల రాచన్నగూడెం గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో యాక్సిడెంట్ జరిగినది రాఘవ అనే వ్యక్తికి కాలు ఇరగడం జరిగింది. ఈరోజు జీలుగుమిల్లి జనసేన మండలం ప్రెసిడెంట్ పసుపులేటి రాము జీలుగుమిల్లి టౌన్ ప్రెసిడెంట్ కోలా మధు, అనిల్, రచన్నగూడెం గ్రామ అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, పార్టీ ప్రెసిడెంట్ బోడపాటి వెంకటేశ్వరరావు, జనసేన వైస్ ప్రెసిడెంట్ కొప్పులు కార్తీక్, జనసేన సెక్రటరీ గొడుగుల కిరణ్ జనసేన వీరమల్ల శ్రీను, నట్టే మహి, దేవులపల్లి రాఘవ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నుంచి తమ వంతు సహాయం ఉంటుందని కుటుంబానికి భరోసా కల్పించారు. ఆసుపత్రి అయిన ఖర్చు సీఎం సహాయ నిధి నుంచి వచ్చేలా చూస్తామని భరోసా ఇచ్చారు .

## భూసేకరణ పై రెవెన్యూ అధికారుల సమావేశం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



భూషత్ అన్నకు అనువైన ప్రదేశాలను స్థలాలను పొలాలను పర్యవేక్షించాలని స్పెషల్ కలెక్టర్ సరళా వందనం అన్నారు. జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం లో స్పెషల్ కలెక్టర్ సరళ వందనం మరియు ఎస్ డి సి లు,బాలకృష్ణరెడ్డి , వెంకటేశ్వర్లు జీలుగుమిల్లి తహసీల్దార్ ఉదయ్ మరియు వీఆర్వోలు ఆర్ అండ్ ఆర్ ల్యాండ్ ల్యాండ్ భూసేకరణ పై సమావేశం నిర్వహించినారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పుష్కరకాలంగా ప్రతిభకు ప్రోత్సాహం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండలంలో పుష్కర కాలంగా ప్రతిభను ప్రోత్సహిస్తూ నగదు పురస్కారాలను అందిస్తున్న సంఘటన చోటుచేసుకుంది. బుట్టాయగూడెంకు చెందిన శ్రీ విజయలక్ష్మి మెడికల్ స్టోర్ అధినేత తన తండ్రి నల్లూరి అప్పారావు జ్ఞాపకార్థం గత 12 సంవత్సరాలుగా పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన విద్యా రోహిణి హైస్కూల్ విద్యార్థులు కూచిపూడి అంజిబాబు, కణితి హర్షవర్ధన్ లకు బుధవారం నల్లూరి అప్పారావు సతీమణి నల్లూరి విజయలక్ష్మి చేతుల మీదుగా నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కలగల రామచంద్రరావు, విద్యా రోహిణి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ, ఆంధ్రు శేఖర్ బాబు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



బుట్టాయగూడెం కొమ్ముగూడెం సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహ వద్ద మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 102 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకు అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంద్రపగడ శ్రీనివాసరావు, గద్దె అబ్బులు, ఆలపాటి పని కిషోర్, కుందుల శ్రీను, మనెల్లి బాలు, మానికల శ్రీను, మందపాటి మోజేష్, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు

## తణపల్లిలో గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ

ప్రజా భూమి ,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తణపల్లి గ్రామంలో జరుగుతున్న గంగమ్మ జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సారెను సమర్పించారు. బుధవారం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గంగమ్మ జాతరకు సారెను తీసుకువెళ్లిన ఆయన తణపల్లి గ్రామంలో జాతర నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి సారెకు మహిళలు కర్పూర హారతులు అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నడివీధి గంగమ్మకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ఆలయం వద్దకు వచ్చిన మహిళలు, పెద్దలు అందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తు జాతర మహోత్సవంలో పాలు పంచుకున్నారు. సారె సమర్పించిన వారిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు వైస్ఎంపీపీ మాదవరెడ్డి, తణపల్లి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ సింహ రెడ్డి, పార్టీ నేతలు దశరథ రామిరెడ్డి, హేమంత్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, హరి, సూరి తదితరులు వున్నారు.

## ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుంది

**యోగా ద్వారా ఒత్తిడి దూరమై.. మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ద్వారకాతిరుమలలో ప్రజలతో పెద్దఎత్తున ప్రజలతో ఏర్పాటుచేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,, జేసీ పి . ధాత్రిరెడ్డి**





ప్రజాభూమి ఏలూరు/ద్వారకా తిరుమల ప్రతినిధి

ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ద్వారకా తిరుమలలోని హరిత హోటల్ వద్ద జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్డీఓ రమణ, ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ ఒత్తిడితో కూడిన జీవనం గడుపుతున్నారని, యోగా ద్వారా మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని, యోగా ను ప్రతీ ఒక్కరు వారి జీవనశైలి భాగంగా చేసుకోవాలన్నారు. జూన్, 21 వతేదీన ప్రపంచ యోగ దినోత్సవాన్ని మన రాష్ట్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. జిల్లాలో వెయ్యి మందికి పైగా యోగా ట్రైనర్లను గుర్తించామని, వారితో జిల్లా వ్యాప్తంగా మే, 21 వ తేదీ నుండి జూన్, 21 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలతో యోగాభ్యాసన చేయించడంతోపాటు, యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో 4 రోజులు పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో యోగాభ్యాసన చేయిస్తున్నామన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, వార్డుస్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లాస్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జూన్ 16 నుంచి 18 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు స్థానిక సచివాలయాల్లో సంప్రదించి సంబంధిత యోగా పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యోగా యాప్ లో ప్రతీ ఒక్కరు రిజిస్టర్ కావాలని, జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8 లక్షల రిజిస్ట్రేషన్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్షా 40 వేల మంది నమోదు చేసుకున్నారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ యోగాభ్యాసం చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. మాలిని, పర్యాటక అభివృద్ధి అధికారి పట్టాభిరామయ్య, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, యోగా శిక్షకులు జి.విజయలక్ష్మి, సిహెచ్. శివ, కె. వినోద్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పనిసరి

**ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.





సహకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పనిసరి అని ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య అన్నారు ...స్థానిక డిసియంయస్ గ్రాండు కన్వెన్షన్ హాల్లో జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ సంఘాలకు ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పని సరిపై,జిల్లా కోపరేటివ్ కార్యదర్శులు,పర్సన్ ఇన్చార్జిలతో ఒక్కరోజు అవగాహన సదస్సును ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు మాట్లాడుతూ సహకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు క్రమం తప్పకుండా రిటన్లు దాఖలు చేసి సహకరించాలని అన్నారు. ఏలూరు జిల్లాలో 158 కో-పరేటివ్ సహకార సంఘాలలో 155 సంఘాలు పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ అగుట శుభపరిణామం అన్నారు. మిగతా మూడు కో-పరేటివ్ సహకార సంఘాలు కూడా కంప్యూటరీకరణ చెయ్యాలని సూచించారు. ఆదాయపన్ను శాఖ లాగిన్ ద్వారానే ఆదాయ పన్ను రిటన్లు దాఖలు చెయ్యాలని,మాన్యువల్ కు అవకాశం లేదని పాత పద్ధతులకు స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు. కో-పరేటివ్ సహకార సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు పొందాలి అంటే ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు చేసి ఏటువంటి పెండింగులు, బకాయిలు లేకుండా చూసుకోవాలని ఆయా కో-అపరేటివ్ సహకార సంఘాలుదే బాధ్యత అన్నారు. ఆదాయపన్ను శాఖ నియమనిబంధనలను వెబ్సైట్ ద్వారా తెలుసుకోవాలని,సహకార సంఘాలు మంచి ఆడిటరును నియమించుకోవాలని సూచించారు. ఆదాయపన్ను శాఖ నుండి నోటీసులు వస్తే వెనువెంటనే ఆడిటరును సంప్రదించాలని అశ్రద్ధ చేస్తే ఎన్నో ఇబ్బందులు కలుగు తాయని ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య అన్నారు. జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి కో-అపరేటివ్ సహకార సంఘాలు ఆదాయపన్ను రిటన్లు దాఖలు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆడిటరు సంప్రదించి ఆదాయపన్ను శాఖ లాగిన్ ద్వారా రిటన్లు దాఖలు చెయ్యాలని, ఆదాయపన్ను నోటీసులు జారీ చేయకముందే రిటన్లు దాఖలుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు, ఏలూరు ఆదాయపన్ను శాఖ అధికారి షేక్ అబ్దుల్ ఖయాం, డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి.త్రినాథ్,ఆడిటరు ఆర్.రాధాకృష్ణ,జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంఘాల కార్యదర్శులు, పర్సన్ఇన్చార్జిలు,పాల్గొన్నారు

## 18 వ శతాబ్దపు మహిళా మేధావి పుణ్యశ్లోక అహల్య భాయ్ హెూల్కర్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



సమాజంలోని వివిధ రంగాల అభివృద్ధికి ఎన్నో విధాల కృషిచేసిన పుణ్యశ్లోక అహల్య భాయ్ హోల్కర్ 18వ శతాబ్దపు మేధావిగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ అభివర్ణించారు. మండలంలోని కంద్రిక గూడెం శ్రీ సాయి మందిరంలో గురువారం అహల్యబాయి హెూల్కర్ త్రిశత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అహల్య భాయ్ హెూల్కర్ మహిళా సాధికారత సాధించి, దేశ విదేశాలతో వాణిజ్యం సాగించారని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, నదుల అనుసంధానం, స్కిల్ డెవలప్మెంట్, విదేశీ దౌత్యం, తదితర అంశాలలో ప్రపంచ స్థాయి పరిణితి సాధించిన మహిళ అని కొనియాడారు. 18వ శతాబ్దంలోనే హ్యాక్స్ హాలిడే ప్రకటించి పరిశ్రమలను ప్రోత్సహించారని, మూడువేల నేత మగ్గాలు ఏర్పాటు చేసి మహిళలకు నిరంతర స్వయం ఉపాధి కల్పించాలని చెప్పారు. రైతులకు బ్యాంకులు ఏర్పాటు చేసి విరివిగా సాగు పెట్టుబడులను అందించారని, ప్రజల ఆదాయాన్ని 130 శాతం పెంచడంతోపాటు, 9527 దేవాలయాల నిర్మాణం, చార్ధామ్,సోమనాథ్, శ్రీశైలం, కాశి వంటి నాలుగు వేల ఆలయాలను జీర్ణోద్ధారణ చేశారని తెలిపారు. చరిత్రలో మరుగున పడిపోయిన ఇటువంటి వీర మహిళల చరిత్రలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనురాధ, బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎస్ ఆర్ ఆర్ పి.సుభద్ర, ఎస్టి మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సెలింగ్ ద్వారా మాత్రమే పశుసంవర్ధకశాఖ బదిలీలు జరగాలని గెజిటెడ్ అధికారుల జేఏసీ వినతి

ప్రజాభుమి ప్రతినిధి,అమరావతి



పశు సంవర్ధకశాఖ బదిలీల్లో అవకతవకలు కొనసాగుతున్నాయని, తక్షణమే కౌన్సెలింగ్ పద్దతి ద్వారా బదిలీల ప్రక్రియను నిర్వహించాలని పశు సంవర్ధకశాఖ గెజిటెడ్ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఆ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బుడితి రాజశేఖర్కు జేఏసీ చైర్మన్ సిహెచ్.ఎస్.కృష్ణారావు, కోచైర్మన్లు డాక్టర్ గణేశ్వరరావు, జి.రవిబాబు, న్యాయ సలహాదారు బోడపాటి సుధీర్కుమార్ తదితరులు కలిసి విన్నంచారు. పూర్తి స్థాయిలో కొనసాగుతున్న రాజకీయ బదిలీలపై ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలన్నారు. కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా బదిలీల ప్రక్రియ జరిగితేనే పారాదర్శకత ఉంటుందని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై బుడితి రాజశేఖర్ స్పందిస్తూ, ఆ శాఖ సంచాలకులు దామోదర నాయుడుతో మాట్లాడి, పూర్తి స్థాయిలో పారదర్శకంగా బదిలీలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు.

## సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి - టిటిడి ఈవో జె .శ్యామల రావు..!

### ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో ఒకే చోట అన్నమయ్య సంకీర్తనలు..

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి)

సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేలా ప్రణాళికలు తయారు చేయాలని టిటిడి ఈవో జె .శ్యామల రావు ఆదేశించారు. తిరుపతి శ్రీ పద్మావతీ గెస్ట్ హౌస్ లోని సమావేశ మందిరంలో హెచ్ డి పిపి, శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్, శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్, పబ్లికేషన్, పురాణ ఇతిహాస ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్, ఎపిక్ స్టడీస్, తదితర ప్రాజెక్ట్ అధికారులతో గురువారం టిటిడి ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, భగవద్గీత సారాంశాన్ని పిల్లలు, యువతకు అర్థవంతంగా, సరళంగా ఉండేలా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భగవద్గీతలోనిముఖ్యమైన ఘట్టాలను సరళతరంగా, సులంభగా ఉండేలా కార్టూన్, వీడియోల రూపంలో అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. హిందూ ధర్మం విశిష్టత, ధార్మిక,ఆధ్యాత్మిక, మానవీయత, నైతిక విలువల గురించియువతకుతెలియ జెప్పేలకార్యక్రమాలు రూపొందించాలన్నారు. మత మార్పిడులకు అడ్డుకట్ట వేసేలా ధార్మిక కార్యక్రమాలను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులలో దైవభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ, ఉమ్మడి కుటుంబవ్యవస్థ తదితర అంశాలపై యువతకు శిక్షణ ఇచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు.

భజన మందిరాలు ఇప్పటి వరకుఎన్నిపూర్తిఅయ్యాయి, చివరి దశలో ఎన్ని ఉన్నాయో సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత అధికారులనుఆదేశించారుహిందూ ధార్మిక ప్రచార పరిషత్ ద్వారా ఇప్పటి వరకు అమలు చేసిన కార్యక్రమాలనుసమీక్షించుకుని మరింత నాణ్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా, ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల నిర్వాహకులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేలా ఇప్పటి నుంచే సంబంధిత ప్రతినిధులతోమాట్లాడాలని కోరారు. పచ్చదనాన్ని మరింత పెంచేలా శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరిగి వెళ్లే భక్తుల ద్వారా గ్రీనరీని ప్రోత్సహించే విధంగా 'శ్రీవారి వన నిధి' ద్వారా ఒకమొక్కనుఇచ్చేఅంశాన్ని పరిశీలించాలన్నారు.



ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో ఒకే చోట అన్నమయ్య సంకీర్తనలు

శ్రీవేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్ పనితీరును టిటిడి ఈవో సమీక్షించారు. టిటిడి వెబ్ సైట్ లోని ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో తాళ్లపాకఅన్నమాచార్యుల వారి సంకీర్తలనుఅన్నింటినీ ఒకే చోట ఉండేలా ప్రత్యేక చర్యలుతీసుకోవాలన్నారు. అన్నమయ్య సంకీర్తనలలో ఇప్పటికే బాగా పాపులర్ అయిన వాటిని ముందుగా పొందు పరిచి, దశల వారీగా అన్ని సంకీర్తనలను అందులోపొందుపరచాలని సూచించారు. కొత్త సంకీర్తలు బాగా పాపులర్ అయ్యేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. అన్నమయ్య 32 వేల సంకీర్తనలలో 14, 932 సంకీర్తలులభ్యమయ్యాయి. అందులో ఇప్పటి వరకు ఎన్ని సంకీర్తనలను రికార్డు చేశారు, ఇంకా ఎన్ని రికార్డు చేయాల్సి ఉంది,

అన్నమయ్య కీర్తనల ప్రత్యేక వెబ్ పేజీలో ఎన్ని సంకీర్తనలు అప్ లోడ్ చేశారు, ఇంకా ఎన్ని చేయాల్సి వుందో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం టిటిడి పబ్లికేషన్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. టిటిడి ముద్రించిన అన్ని పుస్తకాలు టిటిడి బుక్ స్టాల్స్ లో లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలకు, యువతకు అర్థవంతంగా,సులభతరంగా ఉండేలా కథనాలు రాసి ముద్రించాలన్నారు. ఇప్పటివరకు టిటిడి ఎన్ని పుస్తకాలను ముద్రించింది, టిటిడి ఈ బుక్స్ లో ఎన్నింటిని అప్ లోడ్ చేశారో వివరాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విశేష ఆదరణ పొందిన పుస్తకాలను ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ప్రత్యేక అధికారి రాజగోపాల్, అడిషనల్ సెక్రటరీ రామ్ గోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, డైరెక్టర్ లత, దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ బీఆర్ రామానందతీర్థాచార్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మంగినపూడి బీచ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్

## బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మంగినపూడి బీచ్ వద్ద జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత ఆయన యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ కార్యక్రమం విజయవంతవానికి తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొంటున్న నేపథ్యంలో అందుకోసం వేదిక, తివాచి, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, డ్రోన్లు, పిఎ సిస్టం, మంచినీరు, స్నాక్స్, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని ఆ రోజున ఉదయం 6 గంటలకే బీచ్ కు చేరుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ యోగ విశిష్టతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం పేరిట నెల రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. యోగాను ప్రజలు దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని, తద్వారా వచ్చే ఎన్నో రోగాలను ముందుగానే నివారించడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో యోగాను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లేందుకు బీచ్ వద్ద వెయ్యి మందితో యోగాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆయన మంగినపూడి బీచ్ వద్ద జూన్ మొదటి వారంలో జరుగునున్న మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్ కబడి, కయాకింగ్ పోటీల నిర్వహణ, వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు, వేదికలు, విద్యుత్ దీపాల అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు, వంద అడుగుల జాతీయ జెండా ఏర్పాటు, పారిశుద్ధ్యం నిర్వహణ తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, బందరు డి.ఎస్.పి చప్పిడి రాజా, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ శర్మిష్ఠ, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, తాసిల్దార్లు మధుసూదన్ రావు, నాగభూషణం తదితర అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు .

# సవితమ్మ అమ్మ మనస్సు

## మహానాడు డైనింగ్ ప్రాంగణంలో కార్యకర్తలకు ఆప్యాయ పలుకరింపు

## భోజనం చేశారా...? అంటూ ఆరా

## స్వయంగా అన్నం వడ్డించిన మంత్రి సవితలక్ష వాటర్ బాటిళ్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి,కడప

భోజనం చేశారా... బాగుందా... కడుపునిండా భోజనం చేయండి... ఎక్కడి నుంచి వచ్చారు..? అంటూ మహానాడులో ఏర్పాటు చేసిన డైనింగ్ ప్రాంగణంలో ప్రతి ఒక్క కార్యకర్తనూ పేరు పేరునా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆప్యాయంగా పలుకరించారు. తానూ కూడా కార్యకర్తలకు అన్నం వడ్డిస్తూ మంత్రి సవితమ్మ అమ్మ మనసు చాటుకున్నారు. కడపలో మూడో రోజు జరిగిన టీడీపీ మహానాడులో భోజన ఏర్పాట్లను, ఆహార పదార్థాల తయారీని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత గురువారం పరిశీలించారు. మహానాడు భారీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి 5 లక్షలకు పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలొస్తున్నారని, వచ్చే వారి సంఖ్యను అనుగుణంగా ఆహారాన్ని సిద్ధం చేయాలని నిర్వాహాలకు మంత్రి స్పష్టంచేశారు. గడిచిన రెండ్రోజులు రుచికరమైన ఆహారాన్ని అందించారని అభినందించారు. మూడో రోజు కూడా రుచికరమైన ఆహారాన్ని అందేలా చూడాలన్నారు. తిన్న తరవాత పేపర్ ప్లేట్లను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో డైనింగ్ ప్రాంగణంలో మంత్రి కలియ తిరిగారు. ప్రతి కార్యకర్తనూ కలిసి భోజనం చేశారా.. బాగుందా..? అంటూ ఆరా తీశారు. స్వయంగా మంత్రి సవిత కూడా కార్యకర్తలకు అన్నం వడ్డిస్తూ ఏ ప్రాంతం నుంచి వచ్చారో అడిగి తెలుసుకుని, ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష వాటర్ బాటిళ్ల పంపిణీ

మహానాడు బహిరంగ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన టీడీపీ తమ్ముళ్లకు మంత్రి సవిత దాహార్తిని తీర్చారు. మహానాడు ప్రాంగణంలో లక్ష వాటర్ బాటిళ్ల ను మంత్రి సవిత పంపిణీ చేశారు.

# అనుమతులు లేని విగ్రహాలను తొలగించాలి

## మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి డిమాండ్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న అనుమతులు లేని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా లను తొలగించాలని మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందు లలో ఎమ్మెల్యే ఎంపీలు మీరేనని ఇష్టం వచ్చినట్లు బొమ్మలు పెట్టడం పద్ధతి కాదన్నారు. అనుమతు లు లేని రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను తొలగించాలని ఆయన అన్నారు. ఎవరైనా పట్టణంలో ఒకటి లేదా రెండు పెడతారు మీరు ఊరికి చుట్టూ దిష్టిబొమ్మల అన్ని చోట్ల పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సమాచా ర హక్కు చట్టం కిందఅనుమతులు లేని విగ్రహాల ను ఏవి ఏవి ఉన్నాయో తీసుకోవడం జరిగింద న్నారు. వెంటనే అధికారులు స్పందించి అనుమతులు లేని బొమ్మలను తొలగించాలన్నారు. ఎక్కడై నా ఒక బొమ్మ పెడితే ఫలానా చోట ఉండామంటే ఎవరైనా గుర్తుపడతారని ఇప్పుడు ఏ విగ్రహం కాడ ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. వెంటనే అధికారులు స్పందించి అనుమతులు లేని విగ్రహాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు 6 బాలికలు 6 బాలురు మొత్తం 12 మంది ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు 6 బాలికలు 6 బాలురు మొత్తం 12 మంది ఎంపికయ్యారు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్. ఆర్. బిహెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కాకినాడ జిల్లా స్థాయి జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ పోటీలు జరిగాయి ఈ పోటీలకు కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగాయి ఈ పోటీలకు కాకినాడ జిల్లా నలమూలల నుండి 45 మంది బాక్సర్లు పాల్గొన్నారు స్వర్ణ పథకాలు సాధించిన విజేతలు బాలికల భాగంలో 50 కేజీ పి మహాలక్ష్మి పిఠాపురం. 54 కేజీ ఎల్. రిషిక కాకినాడ. 57 కేజీ కె. హర్షిని పిఠాపురం. 60 కేజీ సిహెచ్ శ్వేత అంశిక కాకినాడ. 63కేజీ యల్. లాస్య కాకినాడ. 80 కేజీ పైబడిన విభాగంలో జే ఐశ్వర్య సూర్య దీపిక పిఠాపురం. బాలురు విభాగంలో స్వర్ణ పథకాల సాధించిన విజేతలు 46కేజీ పి నాని పిఠాపురం. 48కేజీ డి రాహుల్ కాకినాడ. 57కేజీ జె. గౌతమ్ కాకినాడ. 75కేజీ జే రాఘవేంద్ర అరుణ్ పిఠాపురం. 80 కేజీ ఎం అజిత్ హర్ష తుని. 80o కేజీ జె రాఘవేంద్ర ఆదిత్య పిఠాపురం. వీరందరూ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు బాలికల విభాగంలో ఎంపికైన వారు ఈనెల 31వ తేదీన విశాఖపట్నంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ పోటీల్లో కాకినాడ జిల్లా నుండి తలపడతారు బాలుర విభాగంలో ఎంపికైన వారు జూన్ రెండో తేదీన విశాఖపట్నం గాజువాక దగ్గర జరుగుతున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ బాక్సింగ్ పోటీలకు కాకినాడ జిల్లా నుండి తలపడతారు ఈ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలను పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి కేశవరావు. కళాశాల సీనియర్ అసిస్టెంట్ పి సురేష్.రమణ. కె చిన్నబ్బాయి. ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం . ఈ పోటీలు ప్రారంభించారు అనంతరం బహుమతి ప్రధానం చేశారు అని కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి లక్ష్మణరావు తెలిపారు

# థాంక్యూ మోదీ జీ -3653 కోట్ల తో బద్వేల్-నెల్లూరు హైవేకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

## పట్నా విమానాశ్రయ ప్రారంభోత్సవ సందర్భంలో మోదీకి జాతీయ రహదారి మంజూరు పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు

## మహానాడులో ఆపరేషన్ సింధూర పై టీడీపీ తీసుకున్న రాజకీయ తీర్మానం పై ప్రధానికి సమాచారం అందజేత.



పాట్నా

ఆంధ్రప్రదేశ్ మౌలిక వృద్ధికి కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బద్వేల్ నుండి గురువిందపూడి వరకు 4 లేన్ల హైవే నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం ?3653 కోట్లతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి తోడ్పాటు అందించేలా జాతీయ రహదారిని నిర్మించనున్నారు . కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, బుధవారం పాట్నాలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై ఈ ఆమోదానికి కృతజ్ఞతలు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల గౌరవ ప్రధానమంత్రికి ఉన్న నిబద్ధతను ఈ నిర్ణయం స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మన రాష్ట్రానికి చేర్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ఇది పెద్ద ఉదాహరణ" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ హైవే కారిడార్ %చీఎ%-67 (బద్వేల్) నుండి %చీఎ%-16 (గురువిందపూడి) వరకు 108 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణపట్నం పోర్ట్‌కు ప్రయాణ దూరాన్ని సగానికి తగ్గించే ఈ మార్గం, రాష్ట్రంలోని మూడు ప్రధాన పారిశ్రామిక కారిడార్లను కలుపుతుందని అధికారులు తెలిపారు. 43 లక్షల మానవ-దినాల ఉపాధిని ఈ ప్రాజెక్టు కలిగించనున్నట్లు అంచనా.

**మహానాడు తీర్మానంపై ప్రధానికి నివేదిక :**

మరోవైపు, మే 27న జరిగిన టిడిపి మహానాడు సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన రాజకీయ తీర్మానాన్ని కూడా మంత్రి రామ్మోహన్ ప్రధానమంత్రికి తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానం ద్వారా టిడిపి 'ఆపరేషన్ సింధూర్'కు పూర్తి మద్దతును ప్రకటించింది.

"దేశాన్ని రక్షించే సైన్యం పట్ల మేము నిలబడతాం. ప్రధానమంత్రి మోదీ నాయకత్వాన్ని టిడిపి సంపూర్ణంగా మద్దతిస్తున్నది" అంటూ ఈ తీర్మానాన్ని మహానాడులో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి, మంగళవారం పాట్నాలో ప్రధానికి అధికారికంగా తెలియజేశారు.

# కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు దారాదత్తం

- వైద్యారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది
- పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మార్చేశారు

: మండిపడ్డ మాజీ మంత్రి విడతల రజిని

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే గొప్ప సంకల్పంతో గత ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ తీసుకువచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ దుర్మార్గంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెటుతోందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ లీజు ముసుగులో దాదాపు రూ.8500 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.5వేలకే ప్రైవేటు వ్యక్తులక దారాదత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీజు ముసుగులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 ఏళ్ళ పాటు ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించి, పేద విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఎమన్నారంటే...

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా గత వైయస్ జగన్ పాలనలో ఐదేళ్లలోనే 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి, వేగంగా పనులు మొదలుపెట్టారు. నాడు- నేడు ద్వారా ప్రపంచశ్రేణి వసతులతో అపోలో, ఏఐజీ వంటి కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులకు దీటుగా కాలేజీల నిర్మాణంను పరుగులు పెట్టించారు. మూడు విడతల్లో సుమారుగా రూ. 8500 కోట్లతో కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వైద్య విద్యను అభ్యసించాలని కలలు కనే పేదింటి బిడ్డల ఆశలను నెరవేర్చాలనే గొప్ప ఆశయంతో వైయస్ జగన్ ముందడుగు వేశారు. ప్రతి జిల్లా ప్రజలకు స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందించాలని వినూత్నమైన ఆలోచనలను ఆచరణలో పెట్టారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఆయా ఆస్పత్రుల నిర్మాణం కోసం అతి కష్టం మీద ప్రైమ్ ఏరియాల్లోనే 50 ఎకరాల చొప్పున భూములు సేకరించారు. మొదటి దశలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించారు. రెండో దశలో పాడేరు, పులివెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లె మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని నిర్ణయించాం. పాడేరు కాలేజీకి 50 సీట్లు కూడా మంజూరయ్యాయి. పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ సీట్లు కేటాయించినా వద్దని వెనక్కి ఇచ్చేసిన నీచ చరిత్ర చంద్రబాబుది. రెండో దశలో పూర్తి కావాల్సిన మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మూలన పడేసింది. ప్లగ్ అండ్ ప్లే తరహాలో ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించేందుకు సకల సౌకర్యాలతో తీర్చిదిద్దిన కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టి ఏకంగా 66 ఏళ్ల పాటు హక్కులు కల్పించబోతోంది. గత ప్రభుత్వంలో దాదాపుగా పూర్తయిన 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోంది.

- కన్సల్టెన్సీ ముసుగులో పథక రచన

ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ఓ కన్సల్టెన్సీని తెరపైకి తెచ్చి కథ నడిపిస్తున్నారు. అధ్యయనం చేసి ప్రైవేటు వ్యక్తులకు ఏవిధంగా ఇస్తే బాగుంటుందో చెప్పే బాధ్యతను కేపీఎంజీ అనే ఒక కన్సల్టెన్సీకి అప్పగించారు. ప్రభుత్వం ముందుగానే ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టాలని నిర్ణయించుకుని మధ్యలో కన్సల్టెన్సీని తీసుకొచ్చి వారి రిపోర్టుతోనే ఇచ్చామనేలా కథ సిద్ధం చేసుకున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టుదలతో సాకారమైన ప్రభుత్వ నూతన వైద్య కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేట్ విద్యా సంస్థలకు కట్టబెట్టే యత్నాలను టీడీపీ కూటమి సర్కారు ముమ్మరం చేసింది.

- 66 ఏళ్లపాటు ఎకరం లీజు ఏడాదికి రూ. 100లకే..

ప్రతి గవర్నమెంట్ మెడికల్ కాలేజీని కనీసం 50 ఎకరాల్లో నిర్మాణం చేయడం జరిగింది. వాటిలో ఎకరం విలువ దాదాపు రూ. 2 కోట్లకు పైమాటే. ఇలాంటి స్థలాలను చంద్రబాబు ప్రభుత్వం కేవలం రూ. 100లకే లీజు పేరుతో కట్టబెట్టే వ్యూహాలకు పదును పెట్టింది. 50 ఎకరాల స్థలంతో పాటు రూ.500 కోట్లతో నిర్మించిన కాలేజీలను ఏడాదికి కేవలం రూ. 5 వేలకే అప్పజెబుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు, బోధనాస్పత్రులను ప్రైవేట్‌కు ఏకంగా 66 ఏళ్ల పాటు లీజుకు ఇస్తున్నారు. ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడితే రేపొద్దున పేదవాడు అనారోగ్యంతో ఆయా ఆస్పత్రులకు వెళితే వారికి ఉచితంగా వైద్యం అందే పరిస్థితి ఉండదు. వైద్య సేవలకు పేదల నుంచి ముక్కుపిండి డబ్బు వసూలు చేసే హక్కు ప్రభుత్వం కల్పిస్తోంది. డాక్టర్ విద్యను అభ్యసించాలనుకున్న ఎంతోమంది పేద విద్యార్థుల ఆశలపై చంద్రబాబు నీళ్లు చల్లాడు. ఈ ఏడాది కాలంలో ఆస్పత్రులను ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఎంతోమందికి స్థానికంగానే ఉచిత వైద్యంతోపాటు మరెంతోమందికి ఉపాధి అవకాశాలు దొరికేవి. చంద్రబాబు తీసుకున్న ప్రైవేటుపరం చేసే నిర్ణయంతో అన్ని అవకాశాలకు గండికొట్టేశాడు. ఇది మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అమ్ముకునే కుట్రే. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. కాదని ముందుకెళితే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. మళ్లీ వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నిర్ణయాన్ని రివ్యూ చేసి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

- ఏడాదిలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

ఆర్థిక, రాజకీయ, సాంఘిక అంశాల మీదనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటికి అర్థమే మారిపోయింది. వ్యవసాయం, పరిశ్రమలకు ప్రోత్సాహం లేక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్నారు. పరిశ్రమల ఊసేలేదు. ఐకానిక్ టవర్లంటూ మాయమాటలతో కాలయాపన చేస్తున్నారు. వారు ఎంచుకున్న అతికొద్ది మందిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. సాంఘిక అభివృద్ధి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. సంక్షేమం అంటే ఈ ప్రభుత్వానికి నచ్చని పని. విద్య, వైద్యరంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. పొలిటికల్ డెవలప్ మెంట్ అంటే రెడ్ బుక్ పాలనతో ప్రశ్నించిన వారి మీద అక్రమ కేసులు బనాయించడమే ఈ ప్రభుత్వానికి తెలుసు. ఏడాదిలోనే అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు.

- సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోటా ఎందుకు తీసేయలేదు?

ఇప్పటికే ఉచితంగా వైద్యం అందించే సంజీవని లాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారు. ఆరోగ్యశ్రీలో 1059 ప్రొసీజర్ల నుంచి ఏకంగా 3257 ప్రొసీజర్లకు పెంచి ఉచితంగా వైద్యం అందించేలా గత ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేసింది. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆరోగ్యశ్రీని కూడా ఇన్సూరెన్స్ మోడల్‌తో ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతోంది. వైద్యాన్ని బాధ్యతగా అందించాల్సింది పోయి పేదలను కన్నీరు పెట్టిస్తున్నారు. ఆపరేషన్ చేయించుకుని మంచానికి పరిమితమై ఉపాధికి దూరమై ఆకలికి అలమటించే పరిస్థితి పేదవాడికి రాకూడదని గత వైయస్సార్సీపీ ప్రభుత్వం ఆరోగ్య ఆసరా పథకాన్ని తీసుకొస్తే, ఏడాదిగా దాని ఊసే ఎత్తడం లేదు. గ్రామాల్లో ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్లు లేరు. మెడికల్ కాలేజీలు నిర్వహణ కష్టం కాకూడదని కొన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోటా సీట్లను మా ప్రభుత్వం తీసుకొచ్చేలా 108 జీవో తీసుకొచ్చింది. దానిపై మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లంటూ చంద్రబాబు గగ్గోలు పెట్టాడు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జీవో 108ని రద్దు చేస్తానని హామీ ఇచ్చాడు. ఏడాది గడిచినా ఎందుకు పట్టించుకోలేదు? మేం కట్టిన మెడికల్ కాలేజీల మొత్తాన్నే గంపగుత్తుగా ప్రైవేటుపరం చేస్తున్నాడు. ఆరోగ్యశ్రీలో ఏడాదికి లక్ష డెలివరీలు అయ్యేవి. వారికి ఒక్కొక్కరికి రూ. 5వేలు ఇచ్చేవాళ్లం. ఏడాదిగా దాన్ని కూడా ఈ ప్రభుత్వం నిలిపేసిందన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో తల్లి బిడ్డ విగ్రహం ఏర్పాటు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దాతలు సమకూర్చిన తల్లి బిడ్డ విగ్రహంఏర్పాటు చేశారు .ఈమేరకు గురువారం చిలుకూరి సత్యనారాయణ, రామకృష్ణ బ్రదర్స్ ఏర్పాటు చేసిన తల్లి బిడ్డ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ , డాక్టర్ వీరభద్రం , డాక్టర్ కల్యాణ బాబు ,డాక్టర్ శ్రీనివాస్ , ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ , ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు , రిటైర్డ్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రవీందర్ , ప్రసాద్ , ఏవో , నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పనామా, భారతదేశాల మధ్య బంధం మరింత బలోపేతం
## ఎం పి హరీష్ మాధుర్

ప్రజాభూమి అమలాపురం



పనామా,భారతదేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని వారి దుశ్చర్యలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు డాక్టర్ శశి థరూర్ నేతృత్వంలోని అఖిల పక్ష పార్లమెంటరీ బృందం పనామా దేశం చేరుకున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో పనామా దేశ అధ్యక్షుడు జోస్ రౌలి ములినో తో అఖిల పక్ష బృందం సమావేశమైనట్లు బృంద సభ్యులు హరీష్ పాత్రికేయులకు తెలిపారు. ఈ సమావేశంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహల్గాం లో జరిపిన మరణకాండ గూర్చి అలాగే ఆపరేషన్ సింధూర్ గూర్చి ములినో కు వివరించినట్లు తెలియజేసారు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకున్న స్పష్టమైన,నైతికమైన నిర్ణయానికి పనామా దేశ ప్రభుత్వం స్పందన ప్రశంసనీయమైనదని తెలిపారు.ఉగ్రవాదాన్ని ఖండిస్తూ దేశ,ప్రపంచ దేశాల భద్రత కోసం భారతదేశం తీసుకుంటున్న చర్యలకు అధ్యక్షుడు ములినో సంపూర్ణ మద్దతు వెల్లడించారని తెలిపారు.అదేవిధంగా ఈ సమావేశంలో భారత,పనామా దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కూడా ఈ సమావేశం జరిగిందని ఎంపీ హరీష్ తెలిపారు.

## నేడు పట్టణంలో విద్యుత్ కు అంతరాయం

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో 30 వ తేది శుక్రవారం ఉదయం 08.00 నుండి మధ్యాహ్నం 1.గంట వరకు పలుచోట్ల విద్యుత్తు నిలుపుదల చేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఇ రత్నాలరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈమేరకు గురువారం 33 /11 కేవి రామచంద్రపురం టౌన్ సెక్షన్లో 11కేవి రామచంద్రపురం టౌన్ -2 ఫీడర్ మీద ట్రీ ట్రిమ్మింగ్స్, మరియు మెయింటినెన్స్ వర్క్ చేయడం కొరకు చప్పిడివారు సావరం గిరిబాల హాస్పిటల్ ఆదర్శ హాస్పిటల్ బ్రాడీపేట ముచ్చిమిల్లి రోడ్డు రాము పుల్లర్తి యందు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాల రావు తెలియజేసారు. విద్యుత్ వినియోగదారులు విషయం గ్రహించి సహకరించాలని ఆయన కోరారు

## మంత్రి కందుల దుర్గేష్‌కి ధన్యవాదాలు తెలిపిన రేషన్ షాప్ డీలర్లు
### కూటమి ప్రభుత్వం ఎండియు వ్యవస్థను రద్దు చేయడంపై హర్షం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



ఎండియు వ్యవస్థను రద్దు చేస్తూ రేషన్ షాపు డీలర్ల ద్వారానే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వానికి, అందుకు ఆమోదం తెలిపిన మంత్రి వర్యులు కందుల దుర్గేశ్ కి రేషన్ డీలర్లు ధన్యవాదాలు తెలిపారు. నిడదవోలు లోని మంత్రి కార్యాలయంలో ఈ మేరకు మంత్రి దుర్గేష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. రేషన్ వాహనాల రద్దును ఆహ్వానిస్తున్నామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరిస్తున్నామని అన్నారు. డీలర్ల వ్యవస్థపై నమ్మకం ఉంచినందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల రేషన్ షాప్ డీలర్స్ పాల్గొన్నారు.

## జిల్లా లో ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నాం.
## పిజిఆర్ఎస్ లో అందచేసిన అర్జీల పరిష్కార స్థాయికి 1100 డయల్ చేసి తెలుసుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కారం కోసం వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిష్కారం కానీ వాటి విషయంలో ప్రత్యక్షంగా ఆయా వ్యక్తుల, అధికారులు లతో సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.గురువారం జిల్లా కలెక్ట ర్ క్యాంప్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ పై ప్రజా సమస్యల పరిష్కర స్థాయి పై వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీ దారులతో అధికారులతో కలెక్టర్ వ్యక్తిగతంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించిన రాజానగరం గురించి మూడు అర్జీలు, కోరుకొండ 1, చాగల్లు 6 అర్జీలు పరిశీలించడం జరిగిందన్నారు. పరిష్కారం అయ్యే వాటి విషయంలో ఖచ్చితత్వం జవాబుదారీతనం కలిగి ఉండాలనీ ఆదేశించారు. ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసే వారి విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజానగరం మండలం నుంచి ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, జూపూడి మధుబాబు, ఎలగ నర్సారెడ్డి, షేక్ నజీర్ లు వారి భూములు రీసర్వే చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.ప్రజలకి ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 మీ సెల్ ఫోన్ల లో నిక్షిప్తం చేసుకోవాలన్నారు.

## సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔనత్యాన్ని చాటాలి

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

ప్రజాభూమి అమలాపురం



సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దే శనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. గురువారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 1600 మంది రైతులతో యోగా అభ్యాసనాల కార్యక్రమం యోగా గురువులు ఆయుష్ వైద్యులు ద్వారా ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లావ్యాప్తంగా 6000 మంది రైతులతో యోగా అభ్యసన కార్యక్ర మాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. రైతులు, ప్రజానీకం యోగాను తమ దైనందిన జీవితాల్లో భాగంగా యోగాచరణతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం చేసుకోవాలన్నారు. రోజువారిగా గంట పాటు నిర్వహించేలా ఈ యోగా కార్యక్రమాలను ఆరంభంలో ప్రతి ఒక్కరూ రోజువారిగా 15 నిమిషా లతో ప్రారంభించి దశల వారీగా నిర్వహించేలా యోగా అభ్యసన శిక్షణ కార్యక్రమాలు యోగా గురువుల ద్వారా నిర్వ హించడం జరుగుతోంద న్నారు. ప్రతి ఒక్కరూ మరో ముగ్గురిని ప్రోత్స హిస్తూ యోగా ఖ్యాతిని విశ్వ వ్యాపితం చేయాల ని ఆయన ఆకాంక్షించా రు. సమాజంలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని దిన చర్యగా ఆచరిస్తూ జీవితాంతం ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాలను 26 రోజుల పాటు 26 ఇతివృ త్తాలతో అమలు చేయ డం జరుగుతోందన్నారు. ఆరోగ్యకర సమాజ స్థాప న దిశగా యోగాను చేరువచేసేందుకు పెద్ద ఎత్తున కృషి జరుగు తోందన్నారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు. ఇలాసమాజంలోని ప్రతివర్గానికి యోగాను నిర్వహించడం జరుగు తుందని యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేకూరుతుందన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాసనా లు నిర్దేశిత ఇతివృత్తాల తో ఆచరిస్తూ యోగేంద్ర అభినయంలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానం లో ఆదర్శంగా నిలపా లన్నారు. నిర్వహించిన ప్రతి కార్యక్రమం ఇన్స్టా గ్రామ్ వంటి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారంగా విస్తున్నట్లు తెలిపారు జూన్ 2న రంగోలి పోటీలు, జూన్ 4న గ్రామ మున్సిపల్ ప్రభుత్వ అధికారు లు ద్వారా మేజర్ ఈవెంట్ ను నిర్వహించినట్లు తెలి పారు జిల్లాలో పర్యాటక దేవాలయా లలో యోగేంద్ర అభ్యసన కార్యక్ర మాలు నిర్వహిం చడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి విజయ్ కుమారి డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు డీఈవో సలీం భాష జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు డిఆర్డిఏ పిడి గాంధీ డ్వామా పీడీ ఎస్ మధు సూదన్. యోగా గురువు ప్రసాద్, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణిలో నిబంధనలు తప్పనిసరి: పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర రావు

ప్రజాభూమి అమలాపురం



రేషన్ సరుకుల పంపిణీలో నిబం ధనలకు లోబడి వినియోగదారు లకు సరఫరా చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ రేషన్ షాపు డీలర్లకు గురువా రం ఒక ప్రకటన ద్వారా సూచించారు జూన్ 1వ తేదీ నుంచి ప్రజా పంపిణీ విధానం ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువు లను చౌక దుకాణాల ద్వా రానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి15వ తేదీ వరకు ప్రతి రోజు ప్రభుత్వం వారు నిర్దేశించిన సమయాల్లో ఉదయం 8.00 నుండి 12.00 గంటల వరకు నుండి సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు చౌక ధరల దుకాణాలను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. చౌక ధరల దుకాణాల పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును షాప్ ముందు భాగంలో తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.. 65 సంవత్సరాలుపైబడిన వారికి, దివ్యాంగులు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. చౌక ధరల దుకాణాల పరిస రాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ పాస్, వేయింగ్ మిషన్లు కండి షన్లో ఉంచుకోని కార్డు దారులందరికి ఖచ్చిత మైన కొలతలు తూకంతో నిత్యా వసర వస్తువులను పంపిణీ చేసి రశీదును కూడా ఇవ్వా లని సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇక మీదట నిత్యావసర వస్తు వులు రేషన్ షాపుల ద్వా రానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు
రేషన్ కార్డులలో మార్పు, చేర్పులకు అవకాశాన్ని కల్పించే దిశగా ఆన్లైన్ విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందని డీఎస్ఓ ఉదయభాస్కర్ తెలిపారు రైస్ కార్డులలో మార్పులు, చేర్పులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభు త్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకొవాలన్నారు . రైస్ కార్డులకు సంబంధించి కొత్త బియ్యం కార్డు పొందుటకు,బియ్యం కార్డు విభజన, సాధారణ విభజన, వితంతువు విభజన, విడాకుల విభజన సింగిల్ మెంబర్ స్ప్లిట్, వివాహ విభజన బియ్యం కార్డులో కొత్తగా సభ్యుల చేరిక బియ్యం కార్డులో సభ్యుల తొల గింపు,తప్పు ఆధార్‌సీడింగ్ యొక్క దిద్దు బాటు బియ్యం కార్డులో చిరునామా మార్పు , బియ్యం కార్డు సరెండర్ వంటి సేవలు మీ సమీపం లోని గ్రామ వార్డు సచివా లయంలో పొంద వచ్చు నని పేర్కొన్నారు. పై సేవలు అందించేందుకు ఎటువం టి కాలపరిమితి విధించ లేదనీ, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని డీఎస్ఓ తెలియచేశారు. జిల్లాలో అర్హత కలిగిన లబ్దిదారులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేందుకు పగడ్బంది ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

ప్రజాభూమి అమలాపురం



ఈనెల 31వ తేదీ ముమ్మి డివరం, కాట్రేనికోన మండలాలలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం అయ్యేందుకు పగడ్బంది ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రిపర్యటనకు సంబంధించి క్షేత్రస్థాయిలో ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, ప్రాంతీయ ఇంటిలిజెన్సీ అధికారి కృష్ణారావు, జి ల్లాస్థాయి అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూ రిటీ లైజిన్ పర్యటన నిర్వహించారు. ముం దుగా సిహెచ్ గున్నేపల్లి గ్రామంలో సత్తెమ్మ తల్లి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలన చేశారు. తదుపరి చేయ్యేరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పూడికతీత పథకం ద్వారా సుమారుగా రూ 9 లక్షల 88 వేల అంచనా వ్యయం తో చేపట్టిన అభి వృద్ధి పనులను వారు పరిశీలించారు. స్థాని కంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ వేదిక ఏర్పాట్లను వారు పరిశీ లించారు. అనం తరం చెయ్యేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక బాగాన ఏర్పాటు చేసిన ప్రజావేదిక ను వారు పరిశీలించారు. తదుపరి సిహెచ్ గున్నేపల్లి గ్రామం లో సత్తెమ్మ తల్లి గుడి ప్రక్కన పార్టీ క్యాడర్ సమావేశ స్థలాన్ని పరిశీ లించారు. ముఖ్య మంత్రి పర్యటన వివరాలను వివరించారు 31వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి 12.25 నిమిషాలకు (రాజమండ్రి) మధురపూడి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారని అక్కడనుండి హెలికాప్టర్లో బయలుదేరి 12.50 నిమిషాలకు సిహెచ్ గున్నే పల్లి చేరుకుంటారన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులను అధికా రులను కలిసి మధ్యా హ్నం1.05 నిమిషాలకు చెరువు పూడికతీత పనులను పరిశీలించి ప్రజలు ప్రజాప్రతినిధులతో ముఖాముఖిగా మాట్లాడతారని తెలిపారు. 1.20 నిమిషాల నుండి 2.05 నిమిషాల వరకు పేదల సేవలో ప్రోగ్రాంలో (పి4) బంగారు కుటుంబాలను మార్గద ర్శకులకు దత్తతను ఇచ్చే కార్యక్రమంతో పాటుగా ఎన్టీఆర్ భరోసా పింఛను ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారన్నారు . మధ్యాహ్నం 2.10 నిమిషాల నుండి 3.30 నిమిషాల వరకు సిహెచ్ గున్నేపల్లి గ్రామస్తులతో ముఖాముఖిగా చర్చలు జరుపుతారన్నారు.3.35 నిమిషాల నుండి 5.05 నిమిషాల వరకు పార్టీ క్యాడర్ మీటింగుకు హాజరవుతారన్నారు. తదుపరి హెలికాప్టర్లో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు తాడేపల్లి చేరుకుంటార న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఆర్డీవోలు డి అఖిల, ఏ మాధవి పి శ్రీకర్ డ్వామా పిడి మధుసూదన్, పి ఆర్ ,ఎస్ ఇ .పి రామకృ ష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ, బి రాము జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సైనిక్ సంక్షేమ నిధి విరాళాలు వారి ఆర్థిక భరోసా కల్పిం చే విధంగా చర్యలు తీసుకుంటాం.

**-జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లాలో సైనిక్ సంక్షేమ నిధికి వొచ్చిన విరాళాలు ఇచ్చి సైనికులు , వారి కుటుంబాల ఆర్థిక భరోసా, సంక్షేమ భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పిడి, డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల గ్రూపులు అందించిన 6,37,790 రూపాయలు చెక్కును జిల్లా కలెక్టర్, ఎస్పీ వారి చేతుల మీదు సైనిక్ వెల్ఫేర్ అధికారికి కు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పోరాడిన సైనికుల కోసం సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా స్వచ్ఛందంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం సహాయక సంఘాలు సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కి విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ విషయంలో వారు ఎందరికో స్ఫూర్తి ఆదర్శం అన్నారు.ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ, సైనిక్ సంక్షేమ నిధి ద్వారా సేకరించిన నిధులు మాజీ సైనికు లు, యుద్ధ వితంతువులు, వికలాంగులైన మాజీ సైనికులు మరియు రక్షణ సిబ్బంది కుటుంబాల సంక్షేమం మరియు పునరావాసం కోసం ఏర్పాటు చేయబడిన నిధ అన్నారు. ఈ నిధి ద్వారా, వారి కోసం వివిధ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అమలు చేయబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ డి నరసింహా కిషోర్, డి ఆర్ డి ఏ పిడి ఎన్వివి ఎస్ మూర్తి, సైనిక్ సంక్షేమ అధికారి సహాయ సంచాలకులు డాక్టర్ సత్యకుమార్, డిపిఎం బి హేమంత్ కుమార్, పాల్గొన్నారు.

## నిరుద్యోగ భారతదేశం ఉపాధి లేక విలవిలలాడుతున్న నిరుద్యోగ యువత

**దళిత ముస్లిం యువకులను నడిరోడ్డుపై అకృత్యానికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలి**

**అపారాల శాఖ మహాసభలోసిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






దేశంలో రోజురోజుకి నిరుద్యోగం పెరిగి పనులు లేక దేశ యువత మానసిక ఆందోళనకు గురవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు .గురువారం మధ్యాహ్నం స్థానిక అపరాల సెక్షన్ సిపిఐ శాఖ బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ బహిరంగ సభకు సిపిఐ శాఖ కార్యదర్శి జి హరినాథ్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రతి ఏడాది డిగ్రీలు బీటెక్లు పూర్తి చేసుకుని నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఉపాధి లేక పనిచేస్తామంటే పనులు లేక కొన్ని రాష్ట్రాల్లో అర్థాలతో అలమటిస్తున్నారని మధు ఆరోపించారు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన ఏపీ ప్రభుత్వం ఇప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేయలేదని యువతరం మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. గుంటూరు జిల్లా తెనాలిలో ముగ్గురు యువకులను అత్యంత ఖరాంతకంగా నడిరోడ్డు మీద కూర్చోబెట్టి కాళ్లపై విచక్షణ రహితంగా కొట్టిన పోలీసులను సస్పెండ్ చేయాలని ఆయన కోరారు అంతేకాకుండా ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం శిక్షించాలని మధు కోరారుఈ సమావేశములో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కార్యవర్గ సభ్యులు పి లావణ్య, టీ నాగేశ్వరరావు, నల్ల రామారావు, టీ త్రిమూర్తులు, జట్ల సంఘం అధికారబాడి అప్పల నాయుడు, అపరాల సెక్షన్ కార్యదర్శి కె వేణు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మంగారిమఠం మండలం నుండి మహానాడు సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు




ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం

కడపలో మూడో రోజు జరుగుతున్న మహానాడు భారీ బహిరంగ సభకు బ్రహ్మంగారి మఠం మండలం లోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ మహానాడు కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ముడుమాల పోల్ రెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసులురెడ్డి కానాల మల్లికార్జునరెడ్డి, సాంబశివారెడ్డి పూజా శివ యాదవ్ సుధాకర్ యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామము నుండి తెదేపా నేతలు బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఉదయం 8 గంటలకే మండలంలోని అన్ని గ్రామాలకు తెదేపా నేతలు బస్సులను పంపగా బస్సులలో బయలుదేరి తరలి వెళ్లారు. వారితోపాటు పచ్చ జెండాలు బ్యానర్లు పెద్ద ఎత్తున ప్రదర్శన చేసుకుంటూ తరలి వెళ్లారు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరికి వారు తమ అధినేత పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన ఆదేశాల మేరకు స్పందించి వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు మహానాడు సభకు వెళ్లారని, మరియు మండలంలో కందిమల్లాయపల్లె కొత్తూరు నరసన్న పల్లె సోమిరెడ్డి పల్లె గంగిరెడ్డిపల్లి మల్లేపల్లి చెంచయ్య గారి పల్లె ముడమల పంచాయతీ పలువురాలపల్లె పంచాయతీ ఇలా మండలంలోని 11 పంచాయతీలలోని అఅన్ని గ్రామాల నుంచి తెదేపా అభిమానులు కార్యకర్తలు ప్రజలు నందమూరి అభిమానులు కడపకు పెద్ద ఎత్తున హాజరైనట్లు తెలిపారు.

### మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మహానాడుకు ఆవుల దస్తగిరి నాయుడు, తిప్పన మాధవ నాయుడు కార్యకర్తలు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభకు మూడవ రోజు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం నుండి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు..మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మహానాడు సభకు భయలు దేరామని అత్యంత వైభవంగా జరిగే సభకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు వెళ్ళటం జరిగిందని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడుశీలం నరసింహ గౌడ్ తెలిపారు. సభకు వచ్చిన వారికీ అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బి.మఠం మత్స్య సంఘం నాయకుడు గగ్గెర వెంకట సుబ్బయ్య,నాయకులు ఆవుల దస్తగిరినాయుడు,తిప్పన మాధవ నాయుడు,ముండ్లపాటి చంద్రశేఖర్,శీలం నరేంద్ర, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా కార్యకర్తలతో తరలి వెళ్లిన రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న మహానాడుకు మూడవరోజు పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో కడపలో జరిగే పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి మూడవ రోజు గురువారం తెలుగుదేశం నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెనరాయుడు, నడిపే వెంకటసుబ్బయ్య, కల్వకూరి రమేష్ భారీగా కార్యకర్తలతో నాయకులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మూడు రోజులపాటు కడపలో జరుగుతున్న పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి లక్షలాది మంది జనాలు తరలి వస్తున్నారన్నారు.లక్షలాది మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మా ణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్య చరణ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సీనియర్ నాయకులు దిశా నిర్దేశాలు ఇచ్చారన్నారు. ఈ పండుగ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, నాయబ్, కేశవ రంగసముద్రం పంచాయతీ నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వివేకానంద ఫౌండేషన్

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



ఎవరూ లేని అభాగ్యుడికి అంత్యక్రియలు నిర్వహించి వివేకానంద ఫౌండేషన్ సంస్థ మానవత్వం చాటుకుంది.. వివరాలిలా ఉన్నాయి... ఏలూరు జిల్లా కు చెందిన చెందిన రామయ్య(70) కుమారి(60) అనే వృద్ధదంపతులు కూలీనాలీ చేసుకుని జీవించేవారు. వయసు మీద పడడంతో ఒంట్లో శక్తి లేక, పనిచేయలేక కాసింత మెతుకుల కోసం నెల రోజుల క్రితం జ్యోతి క్షేత్రానికి చేరుకున్నారు. అయితే రామయ్యకు ఆరోగ్యం క్షీణించడంతో కడప రిమ్స్ కి వెళ్ళాలనుకున్నారు. పోరుమామిళ్ళ బస్టాండ్ చేరుకోగానే మరింత ఆరోగ్యం దెబ్బతినడంతో, చేతిలో చిల్లిగవ్వ లేక, బస్ కూడా ఎక్కలేక బస్టాండ్ లోనే రెండు రోజులు సేదతీరారు. గురువారం తెల్లవారుజామున రామయ్య కన్నుమూశాడు. తనకు ఉన్న ఒకే ఒక్క తోడు కాలం చెందడంతో కన్నీరు మున్నీరైనా కుమారికి ఏ దిక్కు తెచ్చుకోవడంతో ఆమె దీనస్థితిని గమనించిన ప్రయాణికులు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం తెలియజేశారు. స్పందించిన రామకృష్ణారెడ్డి తమ సంస్థ ప్రతినిధుల సహకారంతో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒంటరి అయినా వృద్ధురాలు కుమారికి తమ వివేకానంద సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి అక్కున చేర్చుకున్నారు.. వీరి సేవాభావాన్ని చూసిన స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కుందారపు గురుమూర్తి, చెముడూరి వీరాస్వామి, సుంకె వెంకటేశ్వర్లు, కొండెపోగు కిరణ్ కుమార్, జి. వెంకటరమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లే టిడిపి కార్యకర్తలకు అన్నదానం ఏర్పాటు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కడపలో జరిగే మహానాడుకు తరలి వెళ్లే టిడిపి కార్యకర్తలకు ఒంటిమిట్ట చెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ గుడి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు రాజంపేట వైపు నుండి కడప లో జరిగే మహానాడుకు వెళుతున్న టిడిపి కార్యకర్తలు ప్రతి ఒకరు దాదాపుగా 8000 మంది కి అన్నదానం వడ్డించారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుంకేసుల భాష, యువ నాయకులు రఘునాథరెడ్డి, పలుకూరి దత్తాత్రేయ, దిలీప్, నాగార్జున, మదన్ మోహన్ రెడ్డి, వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహానాడు వెళ్లే టిడిపి కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆహార పదార్థాలు వాటర్ బాటిల్ అందజేశారు.

## మహానాడు ను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



కడపలో 27, 28 ,29 జరిగిన పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పులివెందులనియోజకవర్గ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం,లింగాల, తొండూరు, వేముల,వేంపల్లి ,చక్రాయపేట నాయకులు ,కార్య కర్తలు ప్రజలు, భారీ ఎత్తున తరలివచ్చారని ఆయన అన్నారు. ఎలాంటి ఇబ్బందులు పడకుం డా సంతోషంగా ఎవరి గ్రామాలు వారు చేరుకున్నం దుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులు ఇక మంచి రోజులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు కార్యక్రమంలో చెప్పిన విధంగా అన్ని నెరవేస్తార న్నారు. నేను నియోజకవర్గం లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా అన్నారు.

## ఘనంగా వైయస్ రాజారెడ్డి శతజయంతి వేడుకలు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వైఎస్ రాజారెడ్డి శతజయంతి వేడుకలను వైకాపా నాయ కుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైయస్ రాజారెడ్డి జయంతి సందర్భంగా కేక్ ను కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు.అనంతరం వృద్ధాశ్రమంలో ని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పులివెందుల పెద్దాయనగా పేరు తెచ్చుకున్న వైయస్ రాజారెడ్డి సౌమ్యుడని, తన ఇంటి వద్దకు వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే వారన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, వైకాపా నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గునక నపల్లె సూర్యనారాయణ రెడ్డి,తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మునయ్య ఆధ్వర్యంలోమహానాడుకు తరలిన టిడిపి నాయకులు

ప్రజాభూమి పులివెందుల



కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు ఎర్రగుడిపల్లె అంబకపల్లె మునయ్య ఆధ్వర్యంలో గురువారం టిడిపి నాయకులు ఎర్రగుడి పల్లి నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భం గా ఆయన పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో ఈ మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపా రు. మహానాడుకు విశేష జనవాహిని హాజరుకానున్నట్లు అందులో భాగంగా పులివెందుల ఎర్రగుడిపల్లి నుండి తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజాసేవకు వైఎస్ కుటుంబం నుండి ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన ఘనత రాజారెడ్డిది

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)




పులివెందుల పెద్దాయన గా పిలవబడే వై.ఎస్. రాజారెడ్డి శతజయంతి ఉత్సవాలు సింహాద్రిపురం మండల కేంద్రంలో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించి దివంగత వై.ఎస్. రాజారెడ్డి చిత్రపటా నికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవల గురించి ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంత పేద ప్రజల కోసం 1970 లోనే అధునాతన ఆసుపత్రిని నిర్మించి సేవలను అందించిన ఘనత వైయస్ రాజారెడ్డి అన్నారు. అంతే కాకుండా పులివెందుల ప్రాంతంలో అందరూ విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో సింహాద్రిపురం లోవై.ఎస్.ఆర్.ఆర్.జూనియర్ కళాశాల, పులివెందుల లో వై.ఎస్.ఆర్.ఆర్.డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పి కొన్ని వేల మంది విద్యావంతులను తయారు చేశారన్నా రు. ఈ రోజు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం దివంగత వై.ఎస్. రాజారెడ్డి తన వంతు కృషి చేశారని తెలిపారు. అలాగే ఆయన వేసిన అడుగుల నుంచి ఇద్దరు ముఖ్య మంత్రులను ఈ రాష్ట్రానికి అందించిన ఘనతఆయనదే అన్నారు.అభిమానులు, ప్రజల సమక్షం లో వై.ఎస్. రాజారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేకులు కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వై.ఎస్.ఆర్.సి.పీ. నాయకులు వెన్నపూస అరవింద నాథ రెడ్డి, బి.ఎన్.బ్రహ్మానంద రెడ్డి, కిశోర్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచులు ఆర్.శివారెడ్డి, బి. శివారెడ్డి, మహేశ్వర రెడ్డి, రామోహన్, ద్వారకనాథ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, ఎంపీటీసి లు బాబు రెడ్డి, ముల్లా జాఫర్, రాజబాబు, నాయకులు వి. సుదర్శన్ రెడ్డి, కృష్ణా రెడ్డి, మధురెడ్డి, రుషికేశవ రెడ్డి, చేన్నకేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్, కిశోర్ రెడ్డి, బాబురెడ్డి, మల్లికార్జున రెడ్డి, సి.కె.బాబు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా బషీర్, షబ్బీర్, గౌస్, గౌస్ పీర్, ముల్లా బిలాల్, ఎస్సీ నాయకులు గంగాధర్, ప్రసాద్,మహేష్, నాయకు లు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పులివెందులను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నదే వైయస్ రాజారెడ్డి లక్ష్యం

### రాజారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపం లో ఉన్న వైయస్ రాజారెడ్డి పార్క్ లో గురువారం వైయస్ రాజారెడ్డి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరై వైయస్ రాజారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ఇక్కడి ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ రాజారెడ్డి ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సంకల్పంతో పులివెందులలో విద్యకు అగ్ర పీఠం వేసి వైయస్ రాజారెడ్డి డిగ్రీ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాలను, సింహాద్రిపురం లో వైయస్సార్ జూనియర్ కళాశాలను నిర్మించడం జరిగిందన్నా రు. ప్రతి ఒక్కరూ రాజారెడ్డిని ఆదర్శంగా తీసుకో వాలని ఆయన అన్నారు. ఈరోజు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారంటే అది రాజారెడ్డి చలివే అన్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం రాజారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. పేద ప్రజల కోసం రాజారెడ్డి ఆసుపత్రులను నిర్మించాలన్నారు. ఇలా ఎన్నో మంచి పనులు పులివెందుల ప్రాంతాని కి అందించిన ఆయనను పులివెందుల ప్రాంత ప్రజలు పెద్దాయనని గౌరవంగా ఆయన లేకపోయి నా ఇప్పటికీ పిలుస్తూ ఉంటారని ఆయన అన్నారు. అలాంటి గొప్ప మహానీయుడు వైయస్ రాజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నప్ప, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, రవి, రాయుడు, కనక, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ రాజారెడ్డి కి నివాళులర్పించిన వైఎస్ విజయమ్మ

### వైయస్ రాజారెడ్డి శతజయంతి కేక్ కట్ చేసిన వైయస్ విజయమ్మ,వైయస్ షర్మిల

ప్రజాభూమి, పులివెందుల



వైయస్ రాజారెడ్డి శతజయంతి వేడుకలకు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ, కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి లు గురువారం హాజరై పట్టణంలోని డిగ్రీ కాలేజ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్ రాజారెడ్డి ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో వైయస్ రాజారెడ్డి శతజయంతి కేకును వారు కట్ చేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ రాజారెడ్డి అంటే తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరన్నారు. పులివెందుల ప్రజల కోసం ఆయన ఎప్పుడూ పరితపించేవారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పట్టణ అధ్య క్షుడు అనిల్ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు..



## టైక్వాండోలో సత్తా చాటిన పోరుమామిళ్ల క్రీడాకారులు

ప్రజా భూమి పోరుమామిళ్ల :



28వ తేదీ పోరుమామిళ్ల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో88 పాయింట్లకు గాను 35 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినారు ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులుసబ్ జూనియర్స్ విభాగంలోమోక్షిత్ త్, హుస్సేన్ , తస్వీక్ అయాన్, మహమ్మద్ సమీర్, నయీమ్ భాష ,నదీమ్, సఫాన్, జస్వంత, గీతిక ,వై హరిణి, ఎం తశ్వీక వనమై .ఎన్ దివ్య నాగ హర్షిత క్యాడెట్ విభాగంలో వెంకట తేజేష్, పర్వేజ్, అబ్దుల్ అజీజ్, ఫయుం భాష, మహబూబ్ సుబహాన్, శివ సాత్విక్, రిత్విక్ వి నాగదీపిక, ఆర్ లక్కీ, ఎం లోక్షిత జూనియర్స్ విభాగంలో అబూబకర్, సాజిత్, హరుణ్,సాయి కృష్ణ తేజ, వీ కిరణ్ ఆఫ్రిన్, మాధవి, దానిశ, మౌనిక సీనియర్ విభాగంలో అమర్నాథ్, నయీమ్, తస్లీమ్, భవ్య బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి ఎంపీగా అయినారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నరసింహ ప్రసాద్ ఉస్మాన్ సుభాష్ ఆంజనేయులు తస్లీం పాల్గొన్నారు నాయబ్ రసూల్ తెలిపారు

## హెడ్ పోస్ట్ మాస్టర్ చేతుల మీదుగా విశ్వకర్మ పనిముట్లు పంపిణీ

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం కింద ట్రైనింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులకు పోస్ట్ ఆఫీస్ ద్వారా వచ్చిన డ్రిల్లింగ్ మిషన్లు కోత మిషన్లు కటింగ్ మిషన్లు పనిముట్లను హెడ్ పోస్ట్ మాస్టర్ ఇందిరా మరియు ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు మేనేజర్ సాయిరాం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## శతాధిక వృద్ధునికి శ్రద్ధాంజలి ఘటించిన చెవిరెడ్డి

ప్రజాభూమి, తిరుపతి రూరల్



శతాధిక వృద్ధుడు, 43 ఏళ్లు పంచాయతీ సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించి, 103 ఏళ్లు వయస్సులో మృతి చెందిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడు భౌతిక కాయానికి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెడ్డెప్ప నాయుడు కుమారుడు వాసుదేవ నాయుడు, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చెర్లోపల్లి సర్పంచ్ గా, శ్రీ ఆంజినేయ స్వామి ఆలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా సేవలు అందించిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడు మరణం సమాజానికి తీరని లోటన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని, ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలిసిన రెడ్డెప్ప నాయుడుకి చెర్లోపల్లి గ్రామస్తులు 43 ఏళ్లు సర్పంచ్ గా పాలించే అవకాశం ఇవ్వడం ఆయన నిజాయితీ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. రెడ్డెప్ప నాయుడు వారసునిగా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న వాసుదేవ నాయుడుకు అంతా మంచే జరుగుతుందని, జరగాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. రెడ్డెప్ప నాయుడుకు నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మల్లం చంద్రమౌళి రెడ్డి పలువురు పార్టీ నేతలు, స్థానికులు వున్నారు.

## ఎమ్మార్వో వెంకటరమణ రేషన్ షాపు డీలర్లతో సమీక్ష సమావేశం

ప్రజాభూమి, రామచంద్రపురం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎండియు వెహికల్స్ ను రద్దు చేసిన కారణంగా రేషన్ షాప్ ద్వారా డీలర్లు అందరూ ప్రతి నెల 01 వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు వినియోగదారులకు అందించాలని రామచంద్ర పురం మండలం ఎమ్మార్వో వెంకటరమణ అన్నారు. గురువారం మండలంలోని అందరూ రేషన్ షాపు డీలర్లతో ఎమ్మార్వో కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎం డి యు వెహికల్స్ ను రద్దు చేసిన కారణంగా ప్రతినెల 01వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాప్ ద్వారా డీలర్లు అందరు రేషన్ సరుకులను వినియోగదారులకు అందించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాప్ ను ఓపెన్ చేసి సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా ఏరోజైనా రేషన్ షాపు ఓపెన్ చేయలేకపోతే ముందుగానే ఎమ్మార్వో కార్యాలయంలో రాతపూర్వకంగా ఇవ్వాలన్నారు. ఎవరైనా ఈ యొక్క నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు వీఆర్వో, వీఆర్ఏ సహాయ సహకారాలతో ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి యుగంధర్, మండల రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

## జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణ కు ముఖ్య అతిధి గా అన్నా.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కడప జిల్లా వేంపల్లి లో ఈ నెల 31న జరిగే జగనన్న మిషన్ లోగో లాంచ్ కి ముఖ్య అతిధిగా రవాల్సింది గా మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి,గిద్దలూరు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే అన్నా.రాంబాబు ని ఆహ్వానించిన జగనన్న మిషన్ టీం సభ్యులు .

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి ఏవో దేవి రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం భూసార పరీక్షలు చేపించుకోవటం వలన కలిగే ప్రయోజనాలు మరియు పచ్చిరొట్ట ఎరువుల వాడక యాజమాన్యం పై అవగాహన బుధవారం మార్కాపురం మండలంలోని భూపతిపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన భూసార పరిక్షలు కార్యక్రమం ద్వారా రైతులు వారి యొక్క పొలాల్లో అధిక దిగుబడులు పొందాలన్న, రసాయనిక ఎరువులు వాడకం తగించాలన్న రైతులు ఖచ్చితంగా గ్రామాల్లో ని రైతులు వారి పొలాల్లో నిమట్టిని పరీక్ష చేపించుకోవాలని తెలియచేశారు. రైతుపోలం లోని మట్టిలో 12 రకాల పోషకాల పై %శ్రీఖఎ% వారు పరీక్షలు చేసి భూసార పరిక్ష ఫలితాలను %తీంన% సిబ్బంది ద్వారా అందజేస్తారు. రైతులు వారి పొలం లో ని సూక్ష్మ,స్థూల పోషకాలు ఎంత శాతం లో ఉన్నాయని తెలుస్తోంది. తద్వారా భూసార పరీక్ష ఫలితాల అనుగుణంగా ఎరువులు వాడుకోవాలని తెలియచేశారు. అలాగే పొలం లో ఆరోగ్యకరమైన పంటలు పండాలంటే భూమి సారవంత%శీ% గా ఉండాలి అంటే పచ్చిరొట్ట ఎరువులు ప్రతి రైతు వారి పొలాల్లో వేసుకొని భూమిని సారవంతంగచేసుకోవచ్చు.ప్రస్తుతం మండలంలోని మన గ్రామ రైతు సేవకేంద్రాలలోజనములు,జీలుగాలుఅందుబాటులో కలవు. జీలుగలు-పూర్తిధరక్వింటా12300/-,రైతువాట-6150/-జనములు-క్వింటా10900/-,రైతువాట-5450/50%రాయితీ పై అందుబాటులో కలవు అని తెలియచేశారు.ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కొరడమైనది .ఈ కార్యక్రమంలో ఎం పి ఓ బి.రమణి మరియు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బహిరంగ సభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు

ప్రజభూమి ప్రతినిధి,హనుమంతునిపాడు



డైనమిక్ లీడర్ కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశానుసారం హనుమంతుని పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి నారా వారి అభిమానులు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. పసుపు దండు పండుగకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహం ఉరకలు వేయంగా కనిగిరి లో కార్యకర్తలు కదం తొక్కారు. ఈ సందర్భంగా హనుమంతుని పాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఘనకీర్తి ని విశ్వ వ్యాప్తంగా తెలియజేసిన ఘనుడు ఆంధ్రుల అభిమాన ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావని కొనియాడారు. పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా తెలుగువారి ఆత్మ గౌరవ పరిరక్షకునిగా మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేసులు యన్.టి. రామారావు సంక్షేమ సారథిగా అభివృద్ధికి ఆదర్శకుని గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు.ఆయన జన్మదినం సందర్భంగా జరుపుకునే మహానాడు పసుపు దండుకు పండుగ అని అందులో ఈసారి మొదటి సారిగా దేవుని గడప కడపలో జరుపుకోవటం ప్రాముఖ్యత సంతరించకుందనీ తెలిపారు. మన నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం సమ పాళ్ళుగా ప్రభుత్వాన్ని పార్టీని నడిపిస్తున్నారని అన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు యువ నాయకుడు లోకేశ్ బాబు కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటున్నారని తెలిపారు. కనిగిరి నీ కనక పట్టణంగా మార్చుటకు మన శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వారు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని రాష్ట్రస్థాయిలో సూపర్ శిక్స్ అమలుతోపాటు నియోజక వర్గంలో పాంచ్ పటాకా అమలు జరుగుతుందని తెలిపారు.బడుగుల బంధువు పేదల పాలిట పెన్నిధి కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి నియోజక వర్గ ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.నడికుడి శ్రీ కాళహస్తి రైల్వే లైన్ త్వరిత గతిన పనులు జరుగుతున్నాయని బైపాస్ రోడ్డు పూర్తి అయ్యిందనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.రిలెయిన్స్ బయో గ్యాస్ కంపెనీల వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించటం తోపాటు రైతులకు అధిక (30000వేల వరకు)కౌలు వస్తుందని కనిగిరి నియోజక వర్గంలో ట్రిబుల్ ఐ టీ ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. గతంలో పొగాకు బోర్డు షిప్ యార్డ్ మోపాడు రిజర్వాయర్ అలవలపాడు బ్రిడ్జి ఆదర్శ పాఠశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి తోపాటు బ్రహ్మం గౌడ్ కొండెపోగు రాబర్ట్ కూడలి దశరథ ఉప్పుటూరి గుంటేయ్య తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడవలూరు శ్రీ గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి

ప్రజాభూమి,రామచంద్రాపురం,



చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు గురువారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా రాయల చెరువు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నడవలూరు శ్రీ గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధారెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి దంపతులు, నాయకులు జనార్దన్ చౌదరి, రావిల్ల గిరి, కమలాకర్ రెడ్డి,సాయి ప్రతాప్ రెడ్డి, చండీశ్వర్ రెడ్డి, వేదాంత రెడ్డి,కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నడవలూరు గంగమ్మ తల్లికి సారె సమర్పించిన భూమన, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో గురువారం జరిగిన గంగమ్మ జాతరకు మాజీ టీటీడీ చైర్మన్, చిత్తూరు ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి,చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, వైకాపా ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామంలో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు , సారెను సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు నడవలూరు గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను తీసుకువెళ్లారు. గ్రామ శివార్లకు చేరుకున్న భూములకు, హర్షిత్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీరిన శ్రీ గంగమ్మ తల్లిని దర్శనం చేసుకుని హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతో మమేకమైన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ జాతరలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,యోగానంద రెడ్డి, గిరిధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## కిసాన్ మోర్చా జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

### కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జూన్ నెల 2 వ తేదీన జరగబోయే కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం, ఉదయం 10 గంటలకు,కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో, ప్రకా శం జిల్లా మార్కాపురం టౌన్ లో గల వివేకానంద విద్యాపీఠం హైస్కూల్లో కార్యక్రమం జరుగుతుంది, అందులో భాగంగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవనీయులుచిగురుపాటి కుమార స్వామి అలాగే సురేష్ రెడ్డి, మరియు కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి,నెల్లూరు డివిజన్ ఆర్టిసి చైర్మన్, వచ్చుచున్నారు మరియు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సేగ్గెం శ్రీనివాస్ ,కిసాన్ మోర్చాపదాధికారులు అదేవిధంగా,.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అలాగే కిసాన్ మోర్చా జిల్లా కమిటీ,మండల అధ్యక్షులు అదేవిధంగా రాష్ట్ర నాయకులు, మన భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్లు ,మండల అధ్యక్షులు అలాగే, కార్యకర్తలు అందరూ వచ్చి, కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాను,

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు కు ఐదేళ్ల జైలు శిక్ష..!

### - రూ. 9 లక్షలు చొప్పున జరిమానా.. -తీర్పుచెప్పినఎర్రచందనం కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి..

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి డివిజన్ నాగపట్ల బీటు పరిధిలోఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒకొక్కరికి రూ. 9 లక్షలు జరిమానా విధిస్తూ ఎర్రచందనం స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పునిచ్చారు. ఎర్రచందనంఅక్రమరవాణాను నియంత్రించడంలో భాగంగా టాస్క్ ఫోర్స్ హెడ్ఎల్.సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదై విచారణ లో ఉన్న కేసులకు సరైన సాక్ష్యాధారాలను సేకరించి ముద్దాయిలకి శిక్ష పడేలా ప్రణాళికలురూపొందించారు. క్రైమ్ నెంబరు:01/2017లో తిరుపతి డివిజన్ నాగపట్ల బీటు పరిధిలోని అటవీప్రాంతం లో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తూచంద్రగిరి మండలంకు చెందిన గౌస్ బాషా, శివ అనే ఇద్దరు పట్టుబడ్డారు. వారి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి గురువారం శిక్ష విధించారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు ఇద్దరు నిందితులను నెల్లూరు సెంట్రల్ జైలు కు తరలించారు. దీనిపై టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ మాట్లాడుతూ ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన కోర్టుసిబ్బందినిఅభినందించారు. శేషాచలం రిజర్వు ఫారెస్టులోని విలువైన సహజ సంపద ఎర్రచందనం అక్రమ రవాణా కు పాల్పడే నెరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు.

## వైయస్ రాజారెడ్డి శతజయంతి సందర్బంగా రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



వైయస్ రాజారెడ్డి శతజయంతి సందర్భంగా వైకాపా నాయకుడు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి హాజరై రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజారెడ్డి సమాజానికి చేసిన సేవలను వెలకట్టలేని అన్నారు. ఒక రైతుగా, ఒక సామాజిక సేవకుడిగా ఆయన జీవితం మనందరికీ ఆదర్శం అన్నారు. ఆయన పేదలకు, అణగారిన వర్గాల వారికి ఎల్లప్పుడూ సహాయం చేయడానికి ముందుండేవారు అన్నారు.రాజారెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారన్నారు. పులివెందుల ప్రాంతంలో విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశారు అన్నారు. తన జీవితాంతం సామాజికసేవలోనే నిమగ్నమయ్యారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయననుఆదర్శంగాతీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఆదినారాయణ రెడ్డి, చంద్రమౌళి, రవి, రవిశంకర్, నగిరిగుట్ట నాగరాజు, శ్రీరాములు, పక్రుద్దీన్, ఈశ్వరయ్య, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677